ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 3 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 136 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## స్టాక్ మార్కెట్లు బేర్



## టీచర్లే మా బ్రాండ్ అంబాసిడర్లు

- -తెలంగాణ సాధనలో వారి పాత్ర కీలకం
- -25వేలమందికి పదోన్నతులు కల్పించాం
- -ఒకటో తేదీన జీతాలు పడేలా చేస్తున్నాం
- -పేదల చదువుతోనే తెలంగాణకు భాగ్యం
- -సర్కారీ బడికి వెళ్లడం ఆత్మగౌరవంగా భావించాలి
- -పాఠశాలలకు ఉచిత విద్యుత్..మౌళిక వసతుల కల్పన
- -ఎల్బీ స్టేడియంలో ఉపాధ్యాయులతో భేటీలో సిఎం రేవంత్

**హైదరాబాద్,ఆగస్ట్2(అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవిష్యత్ ఎక్కడుందని ఈ క్షణం తనను అడిగితే వేలాది మంది ఉపాధ్యాయుల రూపంలో ఎల్బీ స్టేడియంలో ఉందని చెబుతానని ఉద్ఘాటించారు.





### సోషల్ మీడియాలో మార్ఫింగ్‌లపై

## కఠిన చర్యలు

- అసెంబ్లీ వ్యవహారాల రికార్డింగ్..మార్ఫింగ్ నేరం
- సివిల్ కోర్టు సవరణ బిల్లు ప్రవేశ పెట్టిన శ్రీధర్ బాబు
- అత్యాచారాల కేసులో ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు పెట్టాలన్న కెటిఆర్



**హైదరాబాద్,ఆగస్ట్2(అక్షరం న్యూస్):**
సోషల్ మీడియాలో మార్ఫింగ్ వీడియోల ప్రచారం చట్టాలకు విరుద్ధం అని అసెంబ్లీలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సివిల్ కోర్టుల సవరణ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టారు. కేటీఆర్ అడిగినట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలపై

## వయనాడ్ విపత్తులో 300 దాటిన మృతులు

### 49మంది చిన్నారుల ఆచూకీ గల్లంతు వివరాలు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

**తిరువనంతపురం,ఆగస్ట్2(అక్షరం న్యూస్):**
కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 300 దాటింది. ఈ క్రమంలో 49 మంది చిన్నారుల ఆచూకీ లభించలేదని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. వీరు మరణించడం లేదా గల్లంతైనట్లు విద్యాశాఖ మంత్రి శివన్‌కుట్టి పేర్కొన్నారు. వరదల్లో ఓ హైస్కూల్ మొత్తం కొట్టుకుపోయిందన్న ఆయన.. అనేక భవనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు.‘ఇప్పటివరకు ఉన్న నివేదికల ప్రకారం.. 49 మంది చిన్నారులు మరణించడం లేదా గల్లంతయ్యారు. వెల్లరిమలలోని ఉన్నత పాఠశాల మొత్తం ధ్వంసమైంది. ముండక్కైతోపాటు పలు చోట్ల పాఠశాలలు దెబ్బతిన్నాయి. ప్రాణాలతో బయటపడిన



### నీట్‌లో విస్తృతస్థాయి

## లోపాలు జరగలేదు

- లీక్ కేవలం బీహార్, జార్ఖండ్‌లకే పరిమితం
- పరీక్షను రద్దు చేయాల్సిన అసవరం లేదు
- మరోమారు కీలక వ్యాఖ్యలు చేసిన సుప్రీం

**న్యూఢిల్లీ,ఆగస్ట్2(అక్షరం న్యూస్):**
నీట్ యూజీ 2024 పరీక్ష ప్రశ్నపత్నం లీకేజీ వ్యవహారంలో సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షను రద్దు చేయాల్సిన అవసరం లేదంటూ ఇటీవల కీలక తీర్పునిచ్చిన ధర్మాసనం.. అందుకుగల కారణాలను వివరిస్తూ శుక్రవారం మళ్లీ తీర్పు వెలువరించింది. ఈసందర్భంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లోపాలను ధర్మాసనం ఎత్తిచూపింది. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే లోపాలను సరిదిద్దుకోవాలని సూచించింది. నీట్ పేపర్ లీకేజీలో ఎలాంటి వ్యవస్థీకృత ఉల్లంఘనలు చోటుచేసుకోలేదు. పరీక్ష పవిత్రతను దెబ్బతీసేలా విస్తృత స్థాయిలో లీక్ జరగలేదు.



## జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన ప్రభుత్వం

- నోటిఫికేషన్లు..పరీక్షలు.. తేదీల వివరాలు ప్రకటన
- అసెంబ్లీలో ప్రకటించిన డిప్యూటి సిఎం భట్టి
- గతంలో అస్తవ్యస్త విధానాలతో నిరుద్యోగులకు నిరాశ
- ఇచ్చిన హామీ మేరకు ముందుకు వెళుతున్నామని వెల్లడి



### త్వరలో సమగ్ర

## క్రీడా పాలసీ

- క్రీడాకారులను ప్రోత్సహించేలా చర్యలు
- స్కిల్ వర్సిటీ వద్దే అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం
- బిసిసి ఆధ్వర్యంలో నిర్మించేలా భూ కేటాయింపులు
- ఉన్న స్టేడియాలను కూడా ఉపయోగించుకుంటాం
- నిఖిత్ జరీన్, సిరాజ్‌కు ప్రభుత్వ ఉద్యోగాలు
- బడ్జెట్‌లో స్పోర్ట్స్ కోసం రూ. 361 కోట్లు కేటాయించాం
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన



### అగ్రికల్చర వర్సిటీలో

## హైకోర్టు వద్దు

### మరోచోట స్థలం కేటాయించాలి

### అసెంబ్లీలో కెటిఆర్ డిమాండ్



# టీచర్లే మా బ్రాండ్ అంబాసిడర్లు

ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నాడు 30 వేల మంది ఉపాధ్యాయులతో సీఎం రేవంత్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఉపాధ్యాయులే తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్‌లు అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 25వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాం. 30 వేల మందిని బదిలీ చేశాం. ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు మీ ఖాతాలో పడేలా చూసే బాధ్యత మాది. ఈ సమ్మేళనంలో రాజకీయం, స్వప్రయోజనం లేదు. తెలంగాణ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని అన్నారు. పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడం ఆత్మగౌరవం అని తల్లిదండ్రులు భావించాలి. అందుకు అందరం కలిసి కృషి చేయాలి. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమిస్తాం. పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తాం.. ఆ బిల్లు ప్రభుత్వమే చెల్లిస్తుంది. పేద పిల్లలు, దళిత వర్గాల పిల్లలు చదువుకుని బాగు పడితేనే రాష్ట్రం బలపడుతుంది. ఢిల్లీలో మూడుసార్లు కేజ్రీవాల్ గెలిచింది బస్తీల్లో పాఠశాలలు మెరుగుపరచడం వల్లే. మళ్లీ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఉండాలంటే మీరు పేదలకు చదువు చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.ప్రభుత్వ బడుల్లోనే చదువుకుని తాను ఈ స్థాయికి వచ్చానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 26లక్షల మంది విద్యార్థులు ఉన్నారని... తల్లిదండ్రులు వారి భవిష్యత్‌ను ఉపాధ్యాయుల చేతుల్లో పెట్టారని వివరించారు. రాష్ట్రం వస్తే విద్యా విధానం బాగుపడుతుందనుకున్నాం.. ఉపాధ్యాయుల గౌరవం పెరుగుతుందనుకున్నామని చెప్పారు. కోదండరాం, హరగోపాల్, చుక్కా రామయ్య లాంటి వాళ్లకు గొప్ప గౌరవం దక్కుతుందని అనుకున్నామని కానీ తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఏం జరిగిందో చూశామని అన్నారు. గత పాలకులు ఉపాధ్యాయు లను ఏ విధంగా అవమానించారో చూశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ బడ్జెట్‌లో విద్యకు 10శాతం కేటాయించాలని భావించాం. కానీ హామీల అమలు దృష్ట్యా 7.3శాతం అంటే రూ.21వేల కోట్లకు పైగా కేటాయించాం. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 30వేల పాఠశాలల్లో.. 26లక్షల విద్యార్థులు చదువుకుంటున్నారు..10వేల ప్రైవేట్ పాఠశాలల్లో.. 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో మీకంటే గొప్ప టీచర్లున్నారా? మౌలిక సదుపాయాలు లేకపోవడమే ఇందుకు కారణం కావచ్చు. తెలంగాణలో ఉద్యోగుల పరిస్థితి ఉమ్మడి రాష్ట్రంలో కంటే దారుణంగా ఉంది.. ఇది కఠోర నిజం. టీచర్లు తేనెతుట్టె లాంటి వాళ్లు.. హాని చేయాలని చూస్తే తీనెటీగల్లా ఎదురుదాడికి దిగుతారు. ప్రభుత్వంపై ఉద్యోగులకు నమ్మకం కలిగించేందుకు ప్రతీ నెలా 1వ తేదీనే జీతాలు అందించేలా చర్యలు తీసుకున్నాం. పదిహేనేళ్లుగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల ప్రమోషన్ల అంశాన్ని పరిష్కరించాం. మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పడానికే ఈ సమావేశం ఏర్పాటు చేశాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ భవిష్యత్ మా చేతుల్లో కాదు..మీ చేతుల్లో ఉందని చెప్పేందుకే ఈ సమావేశం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నేను ఈ స్థాయికి చేరా. అలాంటి ప్రభుత్వ టీచర్లను కలుసుకునేందుకే ఈ ఆత్మీయ సమావేశం. టీచర్లంతా 90శాతం పైగా నిబద్ధతతో పనిచేయాలి.. విద్యార్థులకు విద్యనందించాలి. గత ఏడాదికంటే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 2లక్షలకు పైగా విద్యార్థుల అడ్మిషన్లు తగ్గాయి. ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడం ఆత్మగౌరవమని భావించేలా పాఠశాలలను తీర్చిదిద్దాలని అన్నారు. ప్రభుత్వం వైపు నుంచి మీ సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు మాకు ఎలాంటి భేషజాలు లేవు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు స్వయం సహాయక మహిళా సంఘాలకు బాధ్యత అప్పగించాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో మహిళలకు బాధ్యత అప్పగించాం. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించాం. తెలంగాణ బలపడాలి అంటే మనందరం కార్యదీక్షతో పనిచేయాలని అన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టనుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాల్లో మినీ స్టేడియంల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. నైపుణ్యం లేకపోవడం వల్లే నిరుద్యోగం పెరుగుతోంది. అందుకే ముచ్చర్లలో 50 ఎకరాల్లో రూ.150 కోట్లతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేసుకున్నాం. స్కిల్ యూనివర్సిటీలో యువకులకు నైపుణ్యంతో పాటు ఉద్యోగ, ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ పాలసీని తీసుకొస్తాం. మీరు నేర్పే విద్యనే రేపటి తెలంగాణ భవిష్యత్‌కు బాటలు వేస్తుంది. పేద విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే మీ లక్ష్యం కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రొఫెసర్ కోదండరామ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో మార్ఫింగ్‌లపై

# కఠిన చర్యలు

విచారణ చేస్తామన్నారు. కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలపై రాష్ట్ర ప్రభుత్వం సమీక్షలు చేస్తుందన్నారు. కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలు తెలంగాణ ప్రజల ఆలోచనలకు విరుద్ధంగా ఉండే విచారణ చేస్తున్నామన్నారు. కొత్త చట్టాలపై త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేయబోతున్నామని తెలిపారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రానికి చట్టాలపై ఆ అభిప్రాయాలు తెలిపాయని వెల్లడించారు. సైబర్ క్రైమ్ అరాచకాలను అరికట్టేందుకు కొత్త చట్టాలను తేవడానికి వెనుకాడబోమన్నారు. సైబర్ క్రైమ్ అరాచకాలు తారాస్థాయికి పోయాయని అన్నారు. సోషల్ మీడియాలో మార్ఫింగ్ వీడియోల ప్రచారం చట్టాలకు విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. కేటీఆర్ అడిగినట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలపై విచారణ చేస్తామన్నారు. సభా ప్రాంగణంలో సభను అప్రతిష్టపాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. లా అండ్ ఆర్డర్‌కు భంగం కలిగించే విధంగా ఎవరు చేసినా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. క్రిమినల్ చట్టాలపై అందరి అభిప్రాయాలు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం తన అభిప్రాయాన్ని తెలియజేస్తుందన్నారు. అసెంబ్లీ విషయంలో మంత్రి సీతక్కపై మార్ఫింగ్ వీడియోలు ప్రచారం జరిగాయని మండిపడ్డారు. మంత్రి సీతక్క మార్ఫింగ్ వీడియోలపై చర్యలు తీసుకోవాలా వద్దా అనేది ప్రతిపక్షం చెప్పాలన్నారు. అనంతరం సీతక్క వీడియో మార్ఫింగ్ అంశంపై సభలో చర్చ కొనసాగింది. సోషల్ మీడియా పై మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో మాట్లాడుతూ.. సభలో ఏదో ఓ వీడియో తీసుకుని ఇష్టారాజ్యంగా పోస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. పోలీసులు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన మహిళా మంత్రి మీద కూడా అసభ్య కరంగా పోస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేం పద్ధతని ప్రశ్నించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పార్లమెంట్,అసెంబ్లీ లో ఫోటోలు తీయడం నేరమన్నారు. సీరియస్ యాక్షన్ ఉంటుందని తెలిపారు. ఫోటోలు తీశారు అనే ఆరోపణ మీదనే ఓ ఎంపీ నీ సస్పెండ్ చేశారు. ఇక శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సీతక్క మీద తప్పుడు ట్రోలింగ్ చేస్తే చర్యలు తీసుకోవద్దా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష సభ్యులు చర్యలు తీసుకోవద్దు అన్నట్టు వ్యవహారం చేస్తున్నారని అన్నారు. శాసన సభ ప్రొసీడింగ్స్ లైవ్ నీ మార్ఫింగ్ చేయడం బాధాకరం అన్నారు. విచారణ జరిపిస్తామన్నారు. సభ మర్యాదలు అందరూ పాటించాలని అన్నారు. సీరియస్ గా తీసుకుంటామన్నారు. సభ సెక్రటేరియట్ నీ అప్రదిష్టపాలు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. దీనిపై స్పందించిన స్పీకర్ మార్ఫింగ్ వీడియో పై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని, సీరియస్ గా పరిగణిస్తామని అన్నారు. దీనిపై కేటీఆర్ స్పందిస్తూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సివిల్ కోర్టుల సవరణ బిల్లుకు మద్దతిస్తున్నామని, స్వాగతిస్తున్నామన్నారు. రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగంలోనే న్యాయ వ్యవస్థకు బలమైన పునాదులు వేశారు. రాజకీయ వైరుధ్యాలు ఉన్నప్పటికీ న్యాయ వ్యవస్థను పరిరక్షించేందుకు కలిసికట్టుగా కృషి చేయాలి. అత్యాచారాలు, సైబర్ నేరాల బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైతే ప్రతి జిల్లాలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి నిందితులను వెంటనే శిక్షించాలని కోరారు. ఇతరులెవరూ ఇలాంటి ఘటనలకు పాల్పడబోరని కేటీఆర్ అన్నారు. బాధ్యులు ఎవరైనా ఉంటే చర్యలు తీసుకోవాలని అన్నారు. అందరి మీద ఇలాంటి దాడి జరుగుతుందన్నారు. నెహ్రూ నుండి.. ఇప్పటి వరకూ మన మీద వరకు క్యారెక్టర్ దెబ్బ తినేలా ట్రోల్ చేస్తున్నారని తెలిపారు. అందరి మీద చర్యలు తీసుకోవాలన్నారు. సభలో కూడా గౌరవ ప్రదమైన మాటలు మాట్లాడేలా రూలింగ్ ఇవ్వాలన్నారు.

# జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,ఆగస్ట్2(అక్షరం న్యూస్):**
:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. ఏయే ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేయాలనే విషయాలను క్యాలెండర్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసే నెల, పరీక్షలు ఎప్పుడు నిర్వహించాలనే వివరాలతో పాటు నియామకాలు నిర్వహించే ఏజెన్సీ, ఉద్యోగానికి కావాల్సిన అర్హతల గురించి అందులో పొందుపర్చారు. ఈ మేరకు జాబ్ క్యాలెండర్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రకటించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో గ్రూప్-1 పరీక్షలు అక్టోబరులో, గ్రూప్-2ను డిసెంబరులో, గ్రూప్-3 నవంబరులో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్దం పాటు అధికారంలో ఉన్నా, నిరుద్యోగులకు న్యాయం జరగలేదన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేయడంలో భాగంగా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు సార్లు గ్రూప్ 1 ఎగ్జామ్ రద్దు అయిందని, ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గందరగోళంగా మార్చారని ఆరోపించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ ఐఏఎస్ లతో రెండు కమిటీలు ఏర్పాటు చేసి, వారి సూచనల్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి, 60 కొత్త పోస్టులతో మొత్తం 563 పోస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రూప్ 1 ప్రిలిమినరీ ఎగ్జామ్ కు 3 లక్షల మంది హాజరుకాగా, పరీక్ష సజావుగా నిర్వహించి ఫలితాలు ప్రకటించామన్నారు. అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ 1 మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఒక లక్షా 45 వేల 368 మంది హాస్టల్ వేల్ఫేర్ ఆఫీసర్ పరీక్షలకు, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ ఎగ్జామ్ కు 1 లక్షా 6 వేల 2 వందల 60 మంది హాజరుకాగా, విజయవంతగా నిర్వహించాం. 32 వేల 4 వందల 10 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేశాం. అదనంగా 13,500 ఉద్యోగ ఖాళీల భర్తీకి అనుమతులు ఇచ్చాం. 11 వేల 62 ఖాళీలతో టీచర్ రిక్రూట్ మెంట్ కోసం డీఎస్సీ ఎగ్జామ్ ప్రకటించాం. జులై 18న ప్రారంభమై ఆగస్టు 5న ముగియనున్నాయి. 465 సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఖాళీల భర్తీకి, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ లో 45 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశాం. పరీక్షల ప్రిపరేషన్ కు తగినంత సమయం లేదని అభ్యర్థులు కోరడంతో ఆగస్టు నుంచి డిసెంబర్ కు గ్రూప్ 2 ఎగ్జామ్ వాయిదా వేశాం. పరీక్షా తేదీలు ఒకటే కాకుండా, పరీక్షల మధ్య ప్రిపరేషన్ కు సమయం ఉండేలా అన్ని నియామక బోర్డులు ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నాయని భట్టి విక్రమార్క ప్రకటించారు. గత ప్రభుత్వం నిర్వహించిన నియామక పరీక్షల పేపర్లు లీకయ్యాయి, పేపర్ల అమ్మకంతో పరీక్షలు రద్దయ్యాయి. పేపర్ లీక్ కారణంగా 2023 మార్చి 17న తొలిసారి గ్రూప్ 1 ఎగ్జామ్ రద్దయింది. అభ్యర్థుల బయో మెట్రిక్ తీసుకోని కారణంగా హైకోర్టులో రెండోసారి ఎగ్జామ్ రద్దు అయింది. ప్రస్తుతం ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నిరుద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నాం. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి, కొత్త చైర్మన్ ను నియమించి వరుసగా పోస్టుల భర్తీని పూర్తి చేశాం. పాత నోటిఫికేషన్లను రద్దు చేసి కొత్త నోటిఫికేషన్లు విడుదల చేసి, ఎగ్జామ్స్ సజావుగా నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తున్నామని' భట్టి విక్రమార్క పేర్కొన్నారు.
ఇకపోతే షెడ్యూల్ ప్రకారం..వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్ నియామకాల కోసం సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ విడుదల... నవంబర్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. ట్రాన్స్‌కోలోని వివిధ ఇంజినీరింగ్ ఉద్యోగాల కోసం అక్టోబర్‌లో నోటిఫికేషన్.. వచ్చే ఏడాది జనవరిలో నియామక పరీక్షలు చేపడతారు. నవంబర్‌లో టెట్ నోటిఫికేషన్ విడుదల చేసి వచ్చే ఏడాది జనవరిలో పరీక్షలు నిర్వహిస్తారు. వివిధ శాఖల్లో గెజిటెడ్ ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది జనవరిలో నోటిఫికేషన్ విడుదల.. ఏప్రిల్‌లో పరీక్షలు చేపడతారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల .. ఏప్రిల్‌లో పరీక్షలు జరుగుతాయి. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాలకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ .. మేలో పరీక్షలు చేపడతారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష వచ్చే ఏడాది జులైలో నిర్వహించ నున్నారు. ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో నోటిఫికేషన్ విడుదల చేసి ఆగస్టులో పరీక్షలు నిర్వహిస్తారు. డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకులు, ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టులకు వచ్చే ఏడాది జూన్‌లో నోటిఫికేషన్..సెప్టెంబర్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. వచ్చే ఏడాది మేలో
మరోసారి గ్రూపు2 నోటిఫికేషన్.. అక్టోబర్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. వచ్చే ఏడాది జులైలో గ్రూప్-3 నోటిఫికేషన్ నవంబర్‌లో పరీక్షలు జరుపుతారు. సింగరేణిలో పలు ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది జులైలో నోటిఫికేషన్.. నవంబర్‌లో పరీక్షలు చేపడతామని ప్రకటనలో వివరించారు.

## అగ్రికల్చర వర్సిటీలో

# హైకోర్టు వద్దు

**హైదరాబాద్,ఆగస్ట్2(అక్షరం న్యూస్):**
రాష్ట్రానికి సంబంధించి హైకోర్టు భవనం ఆధునికంగా కడుతామన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం.. కానీ రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వ విద్యాలయం స్థలంలో కాకుండా మరో చోట కట్టాలని కోరుతున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ పేర్కొన్నారు. ఇందుకోసం మరోచోట స్థలం కేటాయించాలన్నారు. శాసనసభలో సివిల్ కోర్టుల సవరణ బిల్లును శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ భూముల్లో హైకోర్టు భవనం నిర్మించొద్దని యూనివర్సిటీ విద్యార్థులు నెల రోజుల పాటు ఆందోళన చేశారు. వ్యవసాయ విద్యాలయంలో పరిశోధనల తో ఫీల్డ్ ఎక్సపరిమెంట్ పరిశోధనలు జరగాలి. ఆ పరిశోధనలకు భూమి అవసరం. రాష్ట్ర రైతంగానికి ఉపయోగపడే విధంగా కొత్త వంగడాలు తీసుకురావాలి. కాబట్టి వ్యవసాయ పరిశోధనలు జరగాల్సిన యూనివర్సిటి భూములను తీసుకోవద్దని కోరుతున్నట్లు వెల్లడించారు. అగ్రికల్చర్ వర్సిటీకి చెందిన 100 ఎకరాలు తీసుకుంటామన్న ఆలోచన విరమించుకోవాలి. అక్కడ ప్రొఫెసర్లు, విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. మరో ప్రాంతంలో హైకోర్టు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.కేంద్ర చట్టాల విషయంలో కర్ణాటక, పశ్చిమ బెంగాల్, తమిళనాడు సీఎంలు ముగ్గురు కూడా తమ తమ రాష్ట్రాల్లో సవరణలు తీసుకోస్తామన్నారు. ఈ చట్టాల ప్రకారం ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేయడం కూడా నేరం. గతంలో మీ పార్టీ వారు చాలా సార్లు చేశారు. కాబట్టి ఇబ్బందులు జరుగుతాయి. ప్రజాస్వామ్యంలో ప్రజల తరపున ప్రతిపక్షాలు నిరసనలు చేయడం పరిపాటి. కాబట్టి మీరు సవరణలు తీసుకోస్తారో లేదో చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పౌర హక్కుల సంఘం వారు సభ పెట్టుకుంటామంటే పోలీసులు అనుమతి ఇవ్వడం లేదు. ఏ చట్టం ఉపయోగించి నిరాకరించరో తెలియడం లేదు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే డిలీట్ చేయమని ఒత్తిళ్లు వస్తున్నాయి. అనధికారిక ఒత్తిడి, బలప్రయోగం చేయడం సరికాదు. దీన్ని కూడా ప్రభుత్వం ఆలోచించాలి. చట్టాలను దుర్వినియోగం చేసే పరిస్థితి రాకూడదన్నారు కేటీఆర్.

## పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి..

**ఖమ్మం/ వైరా ఆగస్టు 2 (అక్షరంన్యూస్)**వైరా మున్సిపాలిటీ పరిధిలోని వైరా 11 అంగన్వాడి కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగాఏడు నెల ఎనిమిదో నెల తొమ్మిదో నెల గర్భిణీలకు తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గురించి పాలిచ్చే విధానం గురించి వివరించారు.గర్భిణీలు తీసుకునే ఆహారం బాలింతలు తీసుకొని ఆహారం జాగ్రత్తలు కిశోర బాలికల నుంచి వాళ్ళు సరైన ఆహారం తీసుకోవాలని వారికి ఏ సి డి పి ఓ ధనమ్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ మాలతి, ఏ సి డి పి ఓ ధనమ్మ, అంగన్వాడి టీచర్ జ్యోతి ఆశా కార్యకర్త గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగావైరాలోని మురళీకృష్ణ హాస్పిటల్ లో డెలివరీ అయిన బాలింతలు, డెలివరీకి ఉన్న గర్భిణీలతో ముర్రుపాలు యొక్క ప్రాముఖ్యత గురించి అవి తాపిచటం వల్ల తల్లికి బిడ్డకి జరిగే ప్రయోజనాల గురించి, గర్భిణీలు డెలివరీ అయిన వెంటనే గంట లోపులోనే సాధ్యమైనంత తొందరగా తల్లిపాలు పట్టాలని వాళ్ళకి అవగాహన కల్పించారు.



## నీట్‌లో విస్తృతస్థాయి

# లోపాలు జరగలేదు

ప్రశ్నపత్రం లీకేజీ ఝార్ఖండ్‌లోని హజారీబాగ్, బిహార్‌లోని పట్నా వరకే పరిమితమైంది. దానిపై దర్యాప్తు జరుగుతోంది. అందుకే మేం పరీక్షను రద్దు చేయాలనుకోలేదు. అయితే, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో కొన్ని లోటుపాట్లు ఉన్నాయి. విద్యార్థుల భవితకు సంబంధించిన అంశంలో ఇలాంటివి చోటుచేసుకోవడం సరికాదు. ఈ సమస్యను కేంద్రం ఈ ఏడాదే పరిష్కరించాలి. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్టీయేదేనని సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈసందర్భంగా ఎన్టీయే పనితీరు, పరీక్షల్లో సంస్కరణల కోసం నియమించిన ఇస్రో మాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలోని కమిటీకి సుప్రీంకోర్టు పలు ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్యానెల్‌ను మరింత విస్తరించాలని పేర్కొంది. పరీక్షా విధానంలో లోపాలను సరిదిద్దడానికి అవసరమైన చర్యలపై కమిటీ సెప్టెంబరు 30లోగా తమ నివేదికను అందజేయాలని ఆదేశించింది. పరీక్షా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అంతర్జాతీయ సాంకేతిక సంస్థల సాయం తీసుకోవాలని సూచించింది. ఈ నివేదిక అందిన తర్వాత అందులోని అంశాలను అమలుచేసే అంశంపై రెండు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలనికేంద్రం, విద్యాశాఖను ధర్మాసనం ఆదేశించింది. ఈ ఏడాది నీట్ ప్రవేశపరీక్ష మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు రాశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. హరియాణాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడంతో అనుమానాలు తలెత్తాయి. దీంతో పేపర్ లీకేజీ, ఇతర అక్రమాలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం నీట్ యూజీ పరీక్షను మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదని తీర్పు వెలువరించింది. మళ్లీ పరీక్ష పెడితే 24 లక్షల మంది ఇబ్బంది పడతారని కోర్టు అభిప్రాయపడింది.

## వయనాడ్ విపత్తులో 300 దాటిన మృతులు

విద్యార్థులు సర్టిఫికెట్లు, పుస్తకాలు కోల్పోయారు. వీరికి సహాయం చేసేందుకు ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని విద్యాశాఖ మంత్రి శివన్‌కుట్టి వెల్లడించారు. కొండచరియలు విరిగిపడిన ఘటనలో అనేక మంది ఆచూకీ లేకుండా పోయింది. వీరికోసం రెస్క్యూ బృందాలు ప్రతికూల వాతావరణంలోనూ తీవ్రంగా గాలిస్తున్నాయి. ఇప్పటివరకు 200లకుపైగా మృతదేహాలకు పోస్టుమార్టం చేసినట్లు సమాచారం. కాగా మరో 218 మంది ఆచూకీ గల్లంతైనట్లు వయనాడ్ జిల్లా అధికారులు వెల్లడించారు. 94 రిలీఫ్ క్యాంపుల్లో దాదాపు 10వేల మందికి పునరావాసం కల్పిస్తున్నట్లు చెప్పారు.

## త్వరలో సమగ్ర

# క్రీడా పాలసీ

**హైదరాబాద్,ఆగస్ట్2(అక్షరం న్యూస్):**
తెలంగాణలో సమగ్ర స్పోర్ట్స్ పాలసీ తీసుకొస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. పిల్లలను క్రీడాకారులుగా తీర్చిదిద్దేలా చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. మాదక ద్రవ్యాలకు వారిని దూరం చేసేందుకు ఇది దోహదపడుతుందని అన్నారు. కందుకూరు మండల పరిధిలోని బేగరికంచలో అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. పిల్లలను పుస్తకాలకు పరిమితం చేసి క్రీడలకు దూరం చేస్తున్నారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.
శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మా ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి స్పోర్ట్స్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆలోచన చేస్తూ వివిధ సందర్భాల్లో నేను ప్రస్తావించాను. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో గచ్చిబౌలి స్టేడియంలో వివిధ రకాల క్రీడలు నిర్వహించాం. వివిధ కారణాల చేత గేమ్స్ నిర్లక్ష్యానికి గురయ్యాయి. పుల్లెల గోపీచంద్ అకాడమీకి ల్యాండ్ ఇచ్చాం. ఆ అకాడమీ నుంచి చాలా మంది క్రీడాకరులు తయారయ్యారు. ప్రయివేటు అకాడమీలు కాకుండా ప్రభుత్వం తరపున శిక్షణ ఇస్తే అద్భుతంగా రాణించడానికి అవకాశం ఉంటుంది.. అందుకే ప్రత్యేకంగా ఈ బడ్జెట్‌లో స్పోర్ట్స్ కోసం రూ. 361 కోట్లు కేటాయించాం అని రేవంత్ రెడ్డి తెలిపారు. పిల్లలను పెద్ద పెద్ద చదవులు చదివించాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు వారిని పుస్తకాలకే పరిమితం చేసి క్రీడలకు దూరం చేస్తున్నారు. ఆటల్లో కూడా రాణిస్తే ఉద్యోగాలు వస్తాయి.. ఉపాధి దొరుకుతుంది.. ఆ కుటుంబానికి గౌరవం కూడా లభిస్తుంది. ఈ విషయం ప్రపంచానికి తెలియజేసేందుకే నిఖత్ జరీన్‌కు, సిరాజ్‌కు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాం. ఇండ్లు కట్టుకునేందుకు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో 600 గజాల చొప్పున స్థలం కేటాయించాం అని సీఎం పేర్కొన్నారు. చదవు కంటే కూడా క్రీడల్లో రాణిస్తే తప్పకుండా ఉద్యోగ భద్రత ఉంటుంది. ఇంటర్ పాసైన సిరాజ్‌కు విద్యార్హతలో మినహాయింపు ఇచ్చి ఉద్యోగం ఇచ్చాం. తెలంగాణ రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీని తీసుకొస్తాం. వివిధ రాష్ట్రాల్లో స్టడీ చేసి సమాచారం సేకరించాం. హర్యానా రాష్ట్రంలో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తున్నారు. కాబట్టి హర్యానా, పంజాబ్ రాష్ట్రాలను అనుసరించాలని నిర్ణయించాం. వచ్చే సమావేశాల్లో స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తాం అని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రతి మండల కేంద్రంలో ఒక మినీ స్పోర్ట్స్ స్టేడియంను నిర్మిస్తాం. రాష్ట్రంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి బీసీసీఐతో మాట్లాడుతున్నాం.. ప్రాథమిక చర్యలు పూర్తయ్యాయి. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రాంతానికి న్యాక్‌ను షిఫ్ట్ చేస్తాం. బేగరికంచెలో అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియంను నిర్మించడానికి భూమి కేటాయిస్తాం. క్రికెట్ స్టేడియం నిర్మాణానికి బీసీసీఐ వారు ముందుకు వచ్చారు. ఈ స్పోర్ట్స్ విషయంలో నిధుల కేటాయింపుతో పాటు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం. ఈ రాష్ట్రంలో యువతను వ్యసనాల నుంచి బయటకు తీసుకురావలంటే స్పోర్ట్స్‌ను ప్రోత్సహించాలి. స్పోర్ట్స్ పాలసీకి సంబంధించి సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తాం. కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి, సరూర్ నగర్, ఎల్‌బీ స్టేడియంలు రాజకీయ కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. ప్రపంచంలో మన పిల్లలు పతకాలు సాధించే విధంగా శిక్షణ ఇవ్వాలని నిర్ణయించాం అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.నగరంలో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. బేగరికంచలోని స్కిల్ యూనివర్సిటీకి సమీపంలో ఈ నిర్మాణం చేపడతామని తెలిపారు. దీనిపై బీసీసీఐతో ప్రాథమిక చర్చలు పూర్తిచేశామన్నారు. రాష్ట్రంలో క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. త్వరలో స్పోర్ట్స్ పాలసీ తీసుకొస్తామన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరు తమ సలహాలు ఇవ్వాలని అన్నారు. వ్యసనాల నుంచి యువతను బయటకు తీసుకురావాలంటే క్రీడలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉందన్నారు. వచ్చే సమావేశాల్లో క్రీడలకు సంబంధించిన పాలసీ తీసుకొస్తామని.. దీనికి సంబంధించి ప్రతిపక్షాలు సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామని తెలిపారు. విద్యార్థులకు క్రీడలపై ఆసక్తిని పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దీనికి అందరూ సహకరించాలని సీఎం కోరారు.

# స్టాక్ మార్కెట్ల బేర్

ముంబయి,ఆగస్ట్2: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల వరుస లాభాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సూచీలు శుక్రవారం భారీగా నష్టపోయాయి. సెన్సెక్స్ దాదాపు 900 పాయింట్లు నష్టపోగా.. నష్టాల దాటికి నిఫ్టీ 24,700 స్థాయికి చేరింది. అమెరికాలో వెలువడిన ఫ్యాక్టరీ డేటా ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనాన్ని సూచిస్తుండడం మదుపర్లలో భయానికి కారణమైంది. దీంతో ఆసియా పాటు మన మార్కెట్లూ నష్టపోయాయి. మదుపర్ల సంపద ఒక్క సెషన్‌లోనే దాదాపు రూ.5 లక్షల కోట్లు తుడిచిపెట్టుకుపోయింది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.462 లక్షల కోట్ల నుంచి రూ.457 లక్షల కోట్లకు తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 81,158.99 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,867.55) నష్టాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకు పైగా నష్టంతో 80,868.91 వద్ద కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్ చివరికి 885.60 పాయింట్ల నష్టంతో 80,981.60 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 293 పాయింట్ల మేర నష్టపోయి 24,717 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.60గా ఉంది. సెన్సెక్స్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంక్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, ఎల్‌అండ్‌టీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.62 డాలర్లు వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు తొలిసారి 2,506 డాలర్ల గరిష్ఠాల వద్ద కొనసాగుతోంది.అమెరికా నుంచి నిన్న వెలువడిన ఫ్యాక్టరీ డేటా ప్రపంచ మార్కెట్లలో ఆందోళనకు కారణమైంది. జులై నెలకు గానూ మానుఫాక్చరింగ్ పీఎంఐ 46.8గా నమోదైంది. 50 కంటే దిగువ ఉండటం అంటే తయారీ రంగంలో మందగమనాన్ని సూచిస్తోంది. ఈ క్రమంలో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధిపై ఆందోళనల నెలకొనడంతో ప్రపంచమార్కెట్లు నెగిటివ్‌గా స్పందించాయి. పశ్చిమాసియాలో ఇజ్రాయెల్- హమాస్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కూడా మార్కెట్లపై ప్రభావం చూపాయి. దేశీయ మార్కెట్ సూచీలు ఇప్పటికే గరిష్ఠ స్థాయిలకు చేరుకున్నాయి. ఈ క్రమంలో ఆందోళనకరమైన వార్తలు రావడం కరెక్షన్‌కు గురయ్యాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. నిఫ్టీ మెటల్ , పీఎస్ యూ బ్యాంక్ అత్యధికంగా 2శాతం పైగా పతనమయ్యాయి. నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 , నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఒక్కొక్కటి 1శాతం కంటే ఎక్కువ పడిపోవడంతో అన్ని ప్రధాన రంగాల సూచీలు నష్టాలను చవిచూశాయి. యుఎస్ ఆర్థిక వ్యవస్థపై సందేహాలు లేవనెత్తిన బలహీనమైన తయారీ డేటా కారణంగా యుఎస్ స్టాక్‌లు పతనమయ్యాయి. తద్వారా భారతీయ స్టాక్ మార్కెట్ యుఎస్ మార్కెట్లలో కరెక్షన్‌ను అనుసరించింది.జపాన్‌కు చెందిన నిక్కీ నాలుగేళ్లలో అత్యంత దారుణమైన దిగువకు పడిపోయింది.

# డెంగ్యూ ప్రభలకుండా జాగ్రత్తలు పాటించాలి...

**దోమ తెరలను ఉపయోగించాలి**

**దోమలను తగ్గించడానికి, దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను వదిలించుకోవాలి**





**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు2/అక్షరం న్యూస్...**

డెంగ్యూ జ్వరం అనేది బాధాకరమైన, బలహీనపరిచే దోమల ద్వారా సంక్రమించే వ్యాధి, మరియు రెండవసారి డెంగ్యూ వైరస్ సోకిన వ్యక్తులు తీవ్రమైన వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం చాలా ఎక్కువ. డెంగ్యూ జ్వరం యొక్క లక్షణాలు అధిక జ్వరం, దద్దుర్లు, తలనొప్పి, కండరాలు మరియు కీళ్ల నొప్పులు. కొన్ని తీవ్రమైన కేసులు రక్తస్రావం మరియు షాక్‌కు దారితీస్తాయి, ఇది ప్రాణాంతకమవుతుంది.

డెంగ్యూ జ్వరం నాలుగు దగ్గరి సంబంధం ఉన్న డెంగ్యూ వైరస్‌లలో ఏదైనా ఒక దాని వల్ల వస్తుంది. ఈ వైరస్‌లు వెస్ట్ నైల్ ఇన్ఫెక్షన్ మరియు ఎల్లో ఫీవర్‌కి కారణమయ్యే వైరస్‌లకు సంబంధించినవి. సోకిన వ్యక్తి చుట్టూ ఉండటం ద్వారా డెంగ్యూ జ్వరం పొందలేరు. బదులుగా, డెంగ్యూ జ్వరం దోమల కాటు ద్వారా వ్యాపిస్తుంది. సోకిన దోమ మరొక వ్యక్తిని కుట్టినప్పుడు, వైరస్ ఆ వ్యక్తి రక్తప్రవాహంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్ కలిగిస్తుంది. డెంగ్యూ జ్వరం నుండి కోలుకున్న తర్వాత, సోకిన వైరస్‌కు దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి ఉంటుంది – కానీ ఇతర మూడు డెంగ్యూ జ్వరం వైరస్ రకాలకు కాదు. భవిష్యత్తులో ఇతర మూడు రకాల వైరస్‌ల ద్వారా మళ్లీ సోకవచ్చని దీని అర్థం. రెండవ, మూడవ లేదా నాల్గవ సారి డెంగ్యూ జ్వరం ఉంటే, తీవ్రమైన డెంగ్యూ జ్వరం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. డెంగ్యూ లక్షణాలు, సాధారణంగా సంక్రమణ తర్వాత నాలుగు నుండి ఆరు రోజుల నుండి ప్రారంభమవుతాయి మరియు 10 రోజుల వరకు ఉంటాయి. డెంగ్యూ వచ్చిన వారికీ ఆకస్మిక అధిక జ్వరం (105 డిగ్రీలు), తీవ్రమ్మైన తలనొప్పి,కళ్ళు వెనుక నొప్పి,తీవ్రమైన ఉమ్మడి మరియు కండరాల నొప్పి

అలసట,వికారం,వాంతులు అవుతున్నాయి. అతిసారం,చర్మంపై దద్దుర్లు, ఇది జ్వరం ప్రారంభమైన రెండు నుండి ఐదు రోజుల తర్వాత కనిపిస్తుంది. తేలికపాటి రక్తస్రావం (ముక్కు రక్తస్రావం, చిగుళ్ళలో రక్తస్రావం లేదా సులభంగా గాయాలు వంటివి.కొన్నిసార్లు, డెంగ్యూ జ్వరం యొక్క లక్షణాలు తేలికపాటివి మరియు ఫ్లూ లేదా ఇతర వైరల్ సంక్రమణ లక్షణాలు కావచ్చు. చిన్నపిల్లలు మరియు మునుపెన్నడూ ఇన్ఫెక్షన్ లేని వ్యక్తులు పెద్ద పిల్లలు మరియు పెద్దల కంటే తేలికపాటి కేసులను కలిగి ఉంటారు. అయినప్పటికీ, వారు తీవ్రమైన సమస్యలను అభివృద్ధి చేయవచ్చు. డెంగ్యూ హెమరేజిక్ జ్వరం, అధిక జ్వరం, శోషరస మరియు రక్త నాళాలు దెబ్బతినడం, ముక్కు మరియు చిగుళ్ళ నుండి రక్తస్రావం, కాలేయం పెద్దదిగా మారడం మరియు రక్త ప్రసరణ వ్యవస్థ వైఫల్యం వంటి అరుదైన సమస్యలు ఇందులో ఉన్నాయి. లక్షణాలు భారీ రక్తస్రావం, షాక్ మరియు మరణంగా మారవచ్చు. దీన్నే డెంగ్యూ షాక్ సిండ్రోమ్ (డి ఎస్ ఎస్ )అంటారు. బలహీనమైన రోగనిరోధక వ్యవస్థలు ఉన్న వ్యక్తులు మరియు రెండవ లేదా పదేపదే డెంగ్యూ ఇన్ఫెక్షన్లు ఉన్న వ్యక్తులు డెంగ్యూ హెమరేజిక్ ఫీవర్‌ను అభివృద్ధి చేసే ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు భావిస్తున్నారు. రక్తనాళాలు దెబ్బతిన్నప్పుడు మరియు లీకేజీ అయినప్పుడు తీవ్రమైన డెంగ్యూ వస్తుంది. మరియు మీ రక్తప్రవాహంలో గడ్డకట్టే కణాల సంఖ్య (ప్లేట్‌లెట్స్) తగ్గింది. ఇది స్ట్రోక్, అంతర్గత రక్తస్రావం, అవయవ వైఫల్యం మరియు మరణానికి కూడా దారితీస్తుంది. తీవ్రమైన డెంగ్యూ జ్వరం యొక్క హెచ్చరిక సంకేతాలు, ఇది త్వరగా అభివృద్ధి చెందగల ప్రాణాంతక అత్యవసర పరిస్థితి. హెచ్చరిక సంకేతాలు సాధారణంగా మీ జ్వరం తగ్గిన తర్వాత ఒకటి లేదా రెండు రోజులు ప్రారంభమవుతాయి మరియు క్రింది సంకేతాలు మరియు లక్షణాలను కలిగి ఉండవచ్చు. తీవ్రమైన కడుపు నొప్పి,తరచుగా వాంతులు,చిగుళ్ళు లేదా ముక్కు నుండి రక్తస్రావం,మూత్రం, మలం లేదా వాంతిలో రక్తం,చర్మం కింద రక్తస్రావం, ఇది గాయం లాగా ఉండవచ్చు.శ్వాస ఆడకపోవడం (కష్టం లేదా వేగవంతమైన శ్వాస),అలసిపోయాను,చిరాకు లేదా చంచలత్వం. ఇటీవల డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న ప్రాంతాన్ని సందర్శించినట్లయితే. మీకు జ్వరం వచ్చినప్పుడు మరియు పైన పేర్కొన్న హెచ్చరిక లక్షణాలు ఏవైనా ఉంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

డెంగ్యూ జ్వరాన్ని నివారించడానికి ఉత్తమ మార్గం సోకిన దోమల నుండి కాటును నివారించడం. మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి,ఇంటి లోపల కూడా దోమ తెరలను ఉపయోగించండి. బయట ఉన్నప్పుడు, పొడవాటి చేతుల చొక్కా మరియు పొడవాటి ప్యాంటును సాక్స్‌లో ఉంచి ధరించాలి. అందుబాటులో ఉంటే, ఇంట్లో ఎయిర్ కండిషనింగ్ ఉపయోగించాలి. విండో మరియు డోర్ స్క్రీన్‌లు సురక్షితంగా మరియు రంధ్రాలు లేకుండా ఉన్నాయని నిర్ధారించుకోవాలి. నిద్రపోయే ప్రదేశంలో స్క్రీన్ లేదా ఎయిర్ కండిషన్ చేయకపోతే, దోమతెరను ఉపయోగించాలి. డెంగ్యూ లక్షణాలు ఉంటే, వైద్యుడిని సంప్రదించాలి. దోమల జనాభాను తగ్గించడానికి, దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను వదిలించుకోండి. బహిరంగ పక్షి స్నానాలు మరియు పెంపుడు జంతువుల నీటి వంటలలో నీటిని క్రమం తప్పకుండా మార్చండి, బకెట్ల నుండి నిలిచిపోయిన నీటిని ఖాళీ చేయాలి.

# గర్బస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

## డిఎంఅండ్‌హెచ్ఓ ప్రమోద్ కుమార్

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు -02 అక్షరం న్యూస్**

గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం%-%1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సంధర్భంగా లిజిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ,లి మన పెద్దపల్లి జిల్లాలో మొత్తం 31 స్కానింగ్ కేంద్రాలు రిజిస్టర్ అయ్యాయని, జిల్లాలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 924 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడు తుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. గత మూడు నెలలుగా జిల్లాలోని 12 స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి 42 ఫారం ఎఫ్ లను ఆడిట్ చేశామని అన్నారు. సమావేశంలో పాల్గొన్న లిఐ.ఆర్.సి.ఎస్. జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్ మాట్లాడుతూ,లి



స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా అడ్వైజరీ కమిటిలో ఒక స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ లను రెన్యూవల్ కు సిఫారస్ చేశారు. ఈ సమావేశంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, డిప్యూటి డెమో యస్. వెంకటేశ్వర్లు, పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ బి. వాణిశ్రీ, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్షరం ఎఫెక్ట్...

**-సీజనల్ వ్యాధులతో గోస పడుతున్న ప్రజలు శీర్షికకు స్పందించిన వైద్యాధికారులు**

**-పెద్దకిష్టపురంలో నిర్వహించిన హెల్త్ క్యాంపు, పాల్గొన్న వైద్య సిబ్బంది**

**-పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**-మురునీరు నిల్వ లేకుండా చూసుకోవాలి**

**-డాక్టర్ నవీన్ కుమార్**



**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు2/అక్షరం న్యూస్...**

పల్లె దవాఖానలో కానరాని డాక్టర్లు, సీజనల్ వ్యాధులతో గోస పడుతున్న ప్రజలు అని అక్షరం దినపత్రిక లో వెలువడిన శీర్షికకు స్పందించిన ముల్కనూర్ వైద్య సిబ్బంది పెద్దకిష్టపురం లో హెల్త్య క్యాంపు నిర్వహించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాలలో విషజ్వరాలు ప్రభలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం, పెద్దకిష్టపురం గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. అనంతరం డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ, వర్షాకాలం ప్రారంభమైనందున, గ్రామాలలో చాలాచోట్లా చెత్తచెదారం నిండుకొని ఉండి, సరైన డ్రైనేజి లేకపోవడం కారణంగా ప్రజలకు విష జ్వరాలు, మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు సంభవించే అవకాశాలు ఉన్నందున పల్లెలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వారానికి రెండు రోజులు ఇంటిని శుభ్రపరుచుకోవాలని, మురుగునిటీ నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. పాడైపోయిన కులర్లు, కొబ్బరి బొండాలు, మూతపెట్టని బాటిల్స్, టైర్లు లేకుండా చూసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని అన్నారు. 52 మందిని వైద్య పరీక్షలు నిర్వహించి, బీపీ, షుగర్, జ్వరం బాధితులకు కావలసిన మందులను ఇచ్చినట్లు తెలిపారు. హెల్త్ క్యాంపు నిర్వహణకు, తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన అక్షరం దినపత్రిక రిపోర్టర్ మరియు యాజమాన్యానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు, ప్రజాసంఘాలు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కామేశ్వరి, లక్ష్మి, ఆశ కార్యకర్తలు శాంతి, లక్ష్మి, వీరమ్మ, రాధా బాయి, ఆమని తదితరులు పాల్గొన్నారు.



# సుప్రీంకోర్టు తీర్పుకు హర్షం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు

**దళిత మోర్చా ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాదాభిషేకం**

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 02 అక్షరం న్యూస్**

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై పెద్దపల్లి పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా బిజెపి దళిత మోర్చా పల్లె సదానందం హర్షం వ్యక్తం చేశారు వర్గీకరణకు అనవుగా వ్యవహరించిన కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు రానున్న రోజుల్లో విద్యా ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు పోరాటాలతో ఎస్సీ వర్గీకరణ సాధించడం జరిగిందన్నారు గత 30 సంవత్సరాల నుండి మందకృష్ణ మాదిగ పోరాటం చేసినటువంటి ఉద్యమ ఫలితం బిజెపి తోని సాధ్యమైందని అన్నారు ఈ కార్యక్రమంలో వడకపూర్ ఆనంద్ బండ కరుణాకర్ కొప్పుల శ్రీనివాస్ జంగా చక్రధర్ రెడ్డి మోరే మనోహర్ మొలుగురి రాజవీరు ముస్త్యాల సంతోష్ కొమరిసేటి రమేష్ రాజం కొమరయ్య రాంపల్లి మల్లేష్ మల్యాల నరసింహారావు శంకరయ్య మరియు తదితరులు పాల్గొన్నారు



## విష జ్వరంతో మహిళ మృతి



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, ఆగస్టు 2 అక్షరం న్యూస్** :మండలంలోని మొట్లపల్లి గ్రామనికి చెందిన శనిగరపు శ్రీలత (35) విష జ్వరంతో బాధపడుతు గురువారం సుమారు రాత్రి 8 గంటలకు వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమెకు కుమారులు హర్ష,సూర్య, భర్త శ్రీనివాస్ ఉన్నట్లు తెలిపారు. మృతరాలి కుటుంబ సభ్యులు నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో మండల ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు వారి కుటుంబ సభ్యలను ఆదుకోవాలని వారి కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ నిర్మించాలి

**విద్యార్థుల మంచినీటి సౌకర్యార్థం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలి...**

**ఎస్సీ, ఎస్టీ, బీసీ పోస్ట్ మెట్రిక్ వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలి...**

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి...**

**ఎం. మహేష్ కుమార్ పి డి ఎస్ యు గార్ల మండల కార్యదర్శి...**



**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు2/అక్షరం న్యూస్...**

గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఈ ధర్నాను ఉద్దేశించి పి డి ఎస్ యు గార్ల మండల కార్యదర్శి మునగాల మహేష్ కుమార్ మాట్లాడుతూ,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రధానంగా విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తక్షణమే మరుగుదొడ్ల ను నిర్మించాలని కోరారు. కళాశాల చుట్టూ ప్రహరీ లేకపోవడంతో పందులు,మేకలు లోపటికి వచ్చి వరండాల మధ్యలో మైదానంలో ఇష్టానుసారంగా వ్యర్థ పదార్థాలు ఉండి దుర్వాసన వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మంచినీటి సౌకర్యార్థం ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కళాశాలకు అనుబంధంగా ఎస్సీ,ఎస్టీ బీసీలకు పోస్టుమెట్రిక్ వసతి హృహాన్ని ఏర్పాటు చేయటం వలన గిరిజన మధ్య తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కళాశాలలో కూడా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని తెలిపారు.తక్షణమే వసతి గృహాన్ని నెలకొల్పాలని పేర్కొన్నారు.

పై సమస్యల పరిష్కారం కై పి డి ఎస్ యు తరుపున విద్యార్థుల పక్షాన ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు సాయి, వాసు, హుస్సేన్, ఉష, శివాని, రక్షిత, సంజన, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లల బంగారు భవిశ్యత్తు కు బాటలు వేద్దాం...

**పిల్లలతో పని చేయిస్తే కఠిన చర్యలు...**

**చిన్న పిల్లలతో వెట్టి చాకిరీ చేయిస్తున్న యాజమాన్యం పై కేసులు...**

**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్...**



**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు2/అక్షరం న్యూస్...**

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకై తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ, వివిధ శాఖల సహకారంతో ప్రతి ఏటా రెండుసార్లు జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్ మరియు జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ వంటి కార్యక్రమాలను నిర్వహించి అనేక మంది బాలకార్మికులకు విముక్తి కల్పించడం జరుగుతుంది అన్నారు. ఇందులో భాగంగానే ఈ సంవత్సరం అపరేషన్ ముస్కాన్ ఎక్స్, అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య నేతృత్వంలో 20 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించడం జరిగిందని తెలిపారు. ఇందులో ఇద్దరు అమ్మాయిలు ఉండగా, 18 మంది బాలురు ఉన్నారని,వారిని సి డబ్ల్యూ సి,డీసీపీఓలకు అప్పగించడం జరిగిందని, తదుపరి పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. బాలలను కార్మికులుగా పెట్టుకున్న యజమానులపై మొత్తం 05 మంది పై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,

ఇప్పటికీ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో బాల కార్మిక వ్యవస్థ ఒకటిని, కార్మికులుగా పనిచేసే 5 నుంచి 14 సంవత్సరాలలోపు పిల్లల్ని బాలకార్మికులుగా పరిగణిస్తారని, పిల్లలు ఎవరైనా బాలకార్మికులుగా ఉన్నారంటే వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినట్లేనని, పరిశ్రమలు, వ్యవసాయం, ఇటుక బట్టీలు,నిర్మాణ రంగం, కర్మాగారాలలో, హెూటల్స్‌లో, రైల్వే, బస్సు స్టేషన్‌లు, బిక్షాటన, సేవలు సహా అనేక రంగాల్లో బాలలు కార్మికులుగా పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి సరైన విద్య లేకపోవడంతో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని, పోటీతత్వంతో నిండిన సమాజంలో అన్నిరకాలుగా వెనుకబడిపోతున్నారన్నారు. పెద్దవారయ్యాక సరైన ఉపాధి దొరకని కారణంగా పలువురు నేరాలకు పాల్పడుతున్నారని, ఉపాధి మార్గాలు వెతుక్కునేందుకు సరైన మార్గదర్శనం, ఆర్థిక తోడ్పాటు లేకపోవడం, నైపుణ్యలేమి వంటి కారణాల వల్లే ఇలా మారుతున్నారని, నేటి బాలలే రేపటి పౌరులని,చిన్నారులే దేశ ప్రగతికి సోపానాలని,కానీ అభివృద్ధిలో పరుగులు పెడుతున్న నేటి హైటెక్ యుగంలోనూ ఇంకా వెట్టిచాకిరి వ్యవస్థ చిన్నారుల బాల్యాన్ని చిదిమేస్తోందిని అన్నారు. బాలకార్మిక వ్యవస్థ చిట్టి చేతులను చిత్ర హింసలు పెడుతోందన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్ 100 కి గాని, 1098 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్‌కు గాని ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలియజేశారు.

## యూఏఈ వీసా క్షమాభిక్షతో ఓవర్టే గ్రేస్ పీరియడ్ బాధితులకు ఉపశమనం...!

### నరేంద్ర పన్నీరు బీజేపీ ఎన్నారై గల్ఫ్ మిడిల్ ఈస్ట్ కన్వీనర్.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 02 (అక్షరం న్యూస్):**

భారతీయ జనతా పార్టీ ఎన్నారై గల్ఫ్ మిడిల్ ఈస్ట్ కన్వీనర్ దుబాయ్ లో ఉంటున్నటువంటి వారికి శుభవార్త తెలిపారు,యూఏఈ అధికారులు రెసిడెన్స్ వీసా ఉల్లంఘించిన వారికి సెప్టెంబర్ 1 నుండి రెండు నెలల గ్రేస్ పీరియడ్ని ప్రకటించారు. ఈ కాలంలో, ఉల్లంఘించినవారు తమ స్టేటస్ ని క్రమబద్ధీకరించుకోవడానికి లేదా జరిమానాలు విధించకుండా దేశం విడిచి వెళ్లడానికి అనుమతించబడతారు. యూఏఈ చట్టాల ప్రకారం, వారి వీసాల కంటే ఎక్కువ కాలం గడిపిన నివాసితులకు ప్రతిరోజూ 50 దిర్హామ్లు జరిమానా విధించబడుతుంది. ఫెడ అథారిటీ ఫర్ ఐడెంటిటీ, సిటిజన్ షిప్, కస్టమ్స్ మరియు పోర్ట్ సెక్యూరిటీ (ఐ సి పి)లోని కాల్ సెంటర్ ఏజెంట్ ప్రకారం, ఈ గ్రేస్ పీరియడ్ వారి నివాస వీసా కంటే ఎక్కువ కాలం గడిపిన వారికి మాత్రమే చెల్లుబాటు అవుతుంది. విజిట్ వీసా ఓవర్సీ సమస్యలు ఉన్నవారికి ఇది వర్తించదు.ఈ ఆపరేషన్ ద్వారా యూఏఈ: వీసా క్షమాభిక్షతో ఓవర్టే గ్రేస్ పీరియడ్ బాధితులకు ఉపశమనం కలుగనుందని నరేంద్ర పన్నీరు చెప్పుకొచ్చారు.



## బిజెపి మండల విస్తృతస్థాయి సమావేశం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 2/అక్ష రంన్యూస్:**
ఎల్లారెడ్డి మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షుడు పె ద్దెడ్ల నర్సింలు అధ్యక్షతన శు క్రవారం మం డల ముఖ్య నాయకుల విస్తృత స్థాయి స మావేశాన్నినిర్వహించారు ఈ సమావేశం లో మండలానికి చెందిన ముఖ్య నాయకు లు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయిలో స్థానిక స మస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలు చేపట్టే విధంగా కార్యాచరణ ఉంటుందని రైతు రుణమాఫీ లోకల్ బాడీ స్థానిక సంస్థ ల ఎన్నికలపై మండలాల వారిగా నెలకొని ఉన్న సమస్యలపై చర్చించి రాజకీయ తీ ర్మానం ప్రవేశ పట్టడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకు లు బాలకిషన్ బిజెపి మాజీ మండల అధ్య క్షుడుఎస్ఎన్ రెడ్డి మాజీ ఎంపీపీ నక్క గం గాధర్ అసెంబ్లీ కన్వీనర్ అంబీర్ లింగారా వు జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకట్రావు త దితరులు పాల్గొన్నారు

## మహిళలకు సముచిత గౌరవం కల్పించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ....!

**వేములవాడలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం. నిన్న రాష్ట్రవ్యాప్తంగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేయడాన్ని ఖండించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ నేతలు.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్ట్ - 02 (అక్షరం న్యూస్):**
రాష్ట్రవ్యాప్తంగా నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేయడాన్ని వేములవాడ కాంగ్రెస్ పార్టీ నేతలు శనివారం తీవ్రంగా ఖండించారు. దీనిని నిరసిస్తూ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ పాపన్న విగ్రహం ముందు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల్లారా ఇప్పటికైనా మీ డ్రామాలు ఆపాలని, రాష్ట్రంలో మహిళలకు సముచిత గౌరవం కల్పించిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం ఒక కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, నాయకులు చిలుక రమేష్, పుల్కం రాజు, పాత సత్యలక్ష్మి, ముప్పిడి శ్రీనివాస్, ఇప్ప పూల అజయ్, ఫిర్ మహమ్మద్, ముప్పిడి శ్రీధర్, కొక్కుల బాలకృష్ణ, ఎర్ర శ్రీనివాస్, స్ కె. సాబీర్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్సుకరం



**జనగామజిల్లా /రఘునాథపల్లి/(అక్షరం న్యూస్ )ఆగస్టు 02:**
తల్లి పాలే బిడ్డకు శ్రేయస్సుకరమని ఆయుర్వేదిక్ డాక్టర్ శ్రీలత అన్నారు. మండలంలోని కోమాల్లలోని అంగన్వాడీ సెంటర్లలో తల్లి పాలవారోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టించాలని దీంతో బిడ్డలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఆంగన్వాడీ సెంటర్ల ద్వారా గర్భిణిలకు, తల్లులకు అందిస్తున్న పౌస్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోను ప్రసవాలు జరిగిందేందుకు గర్భిణిలు సహరించాలని ప్రసవం అయిన తర్వాత తల్లి బిడ్డలను సురక్షింతంగా ప్రభుత్వ వాహనంలో ఇంటికి చేరుస్తుందని దీని పై అవగహనకల్గి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ బొల్లపల్లి ప్రేమలతా, సుప్రియ, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛదనం, పచ్చదనం అమలుపై సమీక్షా సమావేశం..

**తల్లాడ ఎంపీడీవో చంద్రమౌళి..**




**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 2 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మిట్టకొల చంద్రమౌళి ఆధ్వర్యంలో స్వచ్ఛ ధనం - పచ్చ ధనం కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్యం ఎంతో ప్రతష్టాత్మకంగా ఈ కార్యక్రమం ప్రారంభించింది అని దీనిలో ప్రజలందరూ భాగస్వామ్యం అయి విజయవంతం చేయాలని కోరారు.ది 5 తేదీ నుండి 9 తేదీ వరకు రోజువారి షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, మండల స్థాయి అధికారులు, మండల పంచాయితీ అధికారి, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిశుక్రవారంతప్పనిసరిగాడ్రైడే పాటించాలి

**ఎంపీఓ: ప్రకాష్**





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 2/అక్ష రంన్యూస్:**
వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొ ని సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్తచర్య లు తీసుకోవాలని అందులో భాగంగా ప్రతి శుక్రవారం తప్పనిసరిగా అందరూ డ్రైడే పాటించాలని ఎంపిఓ ప్రకాష్ పేర్కొన్నారు శుక్రవారం వెళ్ళుట పెట్ గ్రామపంచాయతీ లో ఫ్రైడే డ్రైడే రోజును వైద్య సిబ్బంది ఏ ఎన్ఎం ఆశ అంగన్వాడి టీచర్లు పంచాయ తీ కార్యదర్శి ప్రసాద్ తో కలిసి గ్రామంలోనీ ఇంటింటికి తిరుగుతూపరిసరాల పరిశుభ్ర త గురించి గ్రామస్తులకు అవగాహన కల్పిం చారు నీరు నిలువ ఉన్న ప్రదేశాలను గుర్తిం చి శుభ్రం చేయించి ఆరోగ్య సూత్రాలను వా రికి వివరించారు

## మృతుడి కుటుంబానికి చేయూత 50 కిలోల బియ్యం వితరణ



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 02(అక్షరం న్యూస్)**
ఓదెల మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబమైన బూసారపు చిరంజీవి ఆటో నడుపుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు అనారోగ్యం కారణంగా ఇటీవల కరీంనగర్ ఆసుపత్రిలో మృతిచెందాడు.మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు శరణ్య(8) అరణ్య(5) వీరి కుటుంబానికి 50కేజీ ల బియ్యాన్ని ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానం ధర్మకర్త డాక్టర్ సతీష్ బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.భవిష్యత్తులో కుటుంబానికి తనకు తోచిన సాయం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టీ చింతం మొగిలి, బోగె సదానందం,కోటగిరి స్వామి,నాగపురి పైడి, శ్రీపతిమహేశ్,మార్క రమేష్,పోతుగంటి.వెంకటేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ నగర్ లో తల్లిపాల వారోత్సవాలు..





**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 2 (అక్షరంన్యూస్)**
తల్లాడ మేజర్ గ్రామపంచాయతీలోని ఎన్టీఆర్ నగర్ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాలు నిర్వహించారు.తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం ఆగస్టు ఒకటి నుండి ఏడు వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రు పాలు పట్టించాలి బిడ్డకు ఆరు నెలలు వచ్చేంతవరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. దీనివల్ల బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుంది తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుంది. తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్వాడి టీచర్ శైలజ, ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం , ఆశ విజయలక్ష్మ గ్రామంలోని గర్భిణీలు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియన వ్యక్తులచే ఇంట్లో చోరీ రూ.70 వేలు ఆపహరణ

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఆగస్టు 02: తాళం వేసిన ఇంటిని టార్గెట్ చేసి ఇంటి తాళంను పగలగొట్టి ఇంట్లో ఉన్న రూ.70 వేలు గుర్తు తెలియని దుండగులు ఆపహరించిన సంఘటన మండలంలోని కోమాల్లలో శుక్రవారం చోటుచేసుకుంది. వివ రాల్లోకి వెల్లితే గ్రామానికి చెందిన అమగంటి చంద్రయ్య- రాజమ్మ దంపతులు ఉదయం ఇంటి వద్ద పనులు ముగించుకొని తన వ్యవసాయ క్షేత్రంలో వరి నాటు వేసేందుకు వెళ్లారు. ఇటీ అదనుగా భావించిన గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో ఎవ్వరులేని సమయంలో ఇంటి ముందు ఉన్న గడ్డపార సహాయంతో తాళంను పగలగొట్టి ఇంట్లోని బీరువాలో దాచిన రూ.70వేలు అపహరించారు. వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వచ్చె సరికి ఇంటి తలుపులు తీసి ఉన్నాయి. దీంతో భార్య భర్తలు ఇద్దరు హుటహుటిన ఇంట్లోకి వెల్లి చూడగా వ్యవసాయ పెట్టుబుడుల కోసం తీసుకొచ్చి బీరువాలో దాచిన రూపాయాలను దుండగులు ఆపహరించిన్నట్లు గుర్తించి బోరున విలపించారు. చోరీ జ రిగిన విషయాన్ని పోసులకు తెలుపడంతో సంఘటన స్థలం వద్దకు ఎస్సై దూదిమెట్ల నరేష్ చేరుకొని ఇంటో ఉన్న బీరువాను పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామంలోకి ఆపరిచితులు వస్తే వారిపై కన్నేసి వారు ఏ పనిమీద వచ్చారు. వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి అనుమానం వస్తే వెంటనే పోసులకు సమచారం అందించాలని ఎస్సై తెలిపారు



## జీవి మాల్ వారి సహకారంతో బ్లేజర్స్ పంపిణీ..





**ఖమ్మం/ వైరా ఆగస్టు 2 (అక్షరంన్యూస్)**
ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు వివిధ రకాలైన సహకారాన్ని అందించే ఉద్దేశంతో జీ.వి మాల్ వారి విశిష్ట ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం శ్రీనివాసరావు, సీత వారి సహకారంతో సి.పి.ఎస్( గుట్ట బడి) పాఠశాలలో నాలుగవ, ఐదవ తరగతి, విద్యనభ్యసించే 60 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకంగా తయారుచేసిన పదివేల రూపాయలు విలువచేసే బ్లేజర్స్ అందజేస్తూ పాఠశాల ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్రరావు మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. శ్రీనివాసచారి, ఉపాధ్యాయులు జి. గృహలక్ష్మి, పుష్ప, సునీత , యాస కృష్ణవేణి తదితరులు పాల్గొని విశిష్ట పౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పెద్దలు పాల్గొన్నారు.

## సచివాలయం నిరసనగా వెళ్తున్న మాజీ సర్పంచ్లల ముందస్తు అరెస్ట్



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 02(అక్షరం న్యూస్)**
మాజీ సర్పంచ్లకు పెండింగ్ బిల్లులు రాకపోవడంతో రాష్ట్ర సచివాలయం ముందు నిరసనకు వెళుతున్న మాజీ సర్పంచ్ గుండేటి మధు యాదవ్ ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించిన ఎస్సై జి అశోక్ రెడ్డి ఈ సందర్భంగా మధు యాదవ్ మాట్లాడుతూ సర్పంచుల బిల్లులు ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్న బిల్లులు రాక అనేకమంది సర్పంచులు ఆత్మ హత్య కూడా చేసుకున్నారని అయినా కూడా తమకు రావలసిన బిల్లులు చెల్లించడం లేదని తెలంగాణ రాష్ట్ర సచివాలయం వద్ద గాంధీయ మార్గంలో నిరసన తెలుపడానికి వెళు న్న మమ్మల్ని ఇలా అర్ధరాత్రి అరెస్టు చేయడం సిగ్గు చేటు ఇప్పటి కయినా మా బిల్లులు విడుదల చేయాలి అని డైమండ్ చేశారు లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు

## నేడు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన..



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 2 (అక్షరంన్యూస్)**
కూసుమంచి: కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శనివారం పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు టూర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కూసుమంచి మండలం ఈశ్వర మాదారంలో మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తారని పేర్కొన్నారు. అనంతరం రాజుపేట లో విజయ రెడ్డి తల్లి ఇటీవల చనిపోగా.. ఆ కుటుంబాన్ని ఓదారుస్తారని పేర్కొన్నారు. తర్వాత జుజ్జుల్ రావు పేట, కూసుమంచి, నేలకొండపల్లి మండలం ముతాపురంలలో పలు కుటుంబాలను పరామర్శిస్తారని తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంటకు నేలకొండపల్లి మండలం అనంత నగర్ గ్రామంలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక గురుకుల పాఠశాలలో
ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను పొంగులేటి ప్రసాద్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 3 గంటల నుంచి ఖమ్మం రూరల్ మండలం సాయి గణేష్ నగర్ లోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. అక్కడ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలవొచ్చని, పార్టీ శ్రేణులు అధికంగా పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

### ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 2 (అక్షరంన్యూస్)**
ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో మన్ననలు పొందారని పోలీస్ కమిషనర్ కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.



## తల్లి పాలు శిశువు లకి ఆరోగ్య కరము, శ్రేయస్కరము



-కొలిమికుంట ఒకటవ అంగన్వాడీ కేంద్రం లో జరిగిన తల్లి పాల వారోత్సవాలు, శుక్రవారం - సభ కార్యక్రమం

చొప్పదండి/ కరీంనగర్ ఆగస్టు 02 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం కొలిమికుంట లోని ఒకటవ అంగన్వాడీ కేంద్రం లో తల్లి పాల వారోత్సవాలు,శుక్రవారం సభ కార్యక్రమం నిర్వహించారు .తల్లి పాల వారోత్సవాల లో భాగంగా శిశువు లకి తల్లి పాలే శ్రేయస్కరము అని, అలాగే తల్లి పలు శిశువు లకి ఆరోగ్యకరం అని పిల్లల తల్లిదండ్రులకు తెలిపారు.ఈయొక్క శుక్రవారం - సభ కార్యక్రమం లో 6 నెలల నుంచి మూడు సంవత్సరాల వరకు వున్న పిల్లలకి లకి తల్లి పాల గూర్చి గర్భిణీ లకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సెక్రటరీ లీలా దేవి,అంగన్వాడీ సూపర్ వైజర్ శశి కిరణ్మయి, డీఎమ్.ఈడల్యూ శైలజ,ఐకేపీ సీఏ మంగ,సునీత, ఏఎన్ఎమ్ సుమలత, ఆశా వర్కర్ సుజాత, అంగన్వాడీ టీచర్ మల్లేశ్వరి, అంగన్వాడీ ఆయా, పిల్లలు, తల్లిదండ్రులు, గర్భిణీలు పాల్గొన్నారు.

## మద్నూర్ ఎస్.ఐ. గా బాధ్యతలు స్వీకరించిన కొండా విజయ్

మద్నూర్ / ఆగస్టు 02 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )



మద్నూర్ పోలీస్ స్టేషన్ ఎస్. ఐ. గా కొండా విజయ్ కుమార్ శుక్రవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. గత నెల నుండి నూతన ఎస్. ఐ. రాక ఇంచార్జ్ వారితో విధులు నిర్వహించడం జరిగింది. కొండా విజయ్ బాధ్యతలు చేపట్టడం తో ఉమ్మడి మండలాల ప్రజలకు పోలీస్ స్టేషన్ ద్వారా ఫ్రెండ్లి పోలీస్ సేవాలు అందనున్నాయి. బాధ్యతలు చేపట్టిన ఎస్. ఐ. కొండా విజయ్ మాట్లాడుతూ ఉమ్మడి మద్నూర్, డో%శీ%గ్లీ మండలాల ప్రజలు తమ యొక్క సమస్యలు, ఫిర్యాదులను నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలనీ కోరారు. గ్రామాలలో ఎలాంటి అవంచానియా సంఘటనలు, శాంతిభద్రతలకు ఆటంకం కలుగ కుండా, నేరాలు జరగకుండా అందరు కలిసి మెలిసి సోదర భావం తో స్నేహ పూరిత వాతావరణం ఏర్పార్చుకోవాలని కోరారు. గ్రామాలలో కొత్త వ్యక్తులు కన బడ్డ అనుమానం ఉన్న పోలీస్ స్టేషన్ ఫోన్ చేయాలనీ కోరారు. గ్రామ స్థాయిలలో పేకాట, గట్కాలు, మద్యపానం సెట్టింగులు పూర్తి స్థాయిగా నిరోదించాలని కోరారు. అక్రమ రవాణా జరగకుండా పక్కడిబందిగా విధులు నిర్వహించి ఉమ్మడి మండలాలు నేరాలు జరగ కుండా గ్రామ స్థాయిలలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. మండలాల ప్రజలు సైబర్ నేరగాళ్ల యొక్క మాయ మాటలలో పడకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మద్యపానం వైపు వెళ్లకుండా మన వల్ల నలుగురికి ఊయోగ పడే సామజిక కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా ఏర్పడి మంచి పేరు ప్రకృత పెంపొందించుకోవాలని తెలిపారు. నూతన ఎస్. ఐ. మద్నూర్ పోలీస్ స్టేషన్ కు రావడం తో ఉమ్మడి మండలాల ప్రజలు జిల్లా ఎస్పీ, బిచ్కుంద సి. ఐ. జె. నరేష్ కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు.

## రాంనగర్ అంగన్వాడీ కేంద్రం లో తల్లి పాల వారోత్స వాలు



-తల్లి పాల ఆవశ్యకత గుర్చి

-పిల్లల తల్లులకి, గర్భిణీ లకు వివరణ

చొప్పదండి/ కరీంనగర్ఆగస్టు 02 (అక్షరం న్యూస్ )

తల్లి పాల వారోత్స వాలు చొప్పదండి లోని 3వ అంగన్వాడీ సెంటర్ లో నిర్వహించారు.

శిశువు లకి తల్లి పాలే శ్రేయస్కరము అని, అలాగే తల్లి పాలు శిశువు లకి ఆరోగ్యకరం అని గర్భిణీ లకు, అలాగే ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులకు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎన్జీవో శ్యామల, అంగన్వాడీ టీచర్ మళ్ళీశ్వరి, విద్యార్థులు,పిల్లల తల్లిదండ్రులు గర్భిణీ లు పాల్గొన్నారు.

## శుక్రవారం సభలో పిల్లలకు తల్లి పాల గూర్చి అవగాహన



**-చొప్పదండి పట్టణం లోని 5 వ అంగన్వాడీ సెంటర్ లో**

**-జరిగిన శుక్రవారం సభ కార్యక్రమం**

చొప్పదండి /కరీంనగర్, ఆగస్టు 02( అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని 5 వ అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం రోజున శుక్రవారం - సభ కార్యక్రమం నిర్వహించారు. ఈయొక్క శుక్రవారం - సభ కార్యక్రమం లో 6 నెలల నుంచి మూడు సంవత్సరాల వరకు వున్న పిల్లలకి లకి తల్లి పాల గూర్చి గర్భిణీ లకు అవగాహనా కల్పించారు. గర్భిణీ స్త్రీ లకు ఎనిమిది గుడ్లు, బాలామృతం ఇచ్చినారు. ఈ కార్యక్రమం లో వార్డు ఆఫీసర్ వీరేశం, మున్సిపాలిటీ సిబ్బంది, ఆశా పద్మ, స్థానిక 5 వ అంగన్వాడీ కేంద్రం టీచర్ దేవమణి, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీ లు పాల్గొన్నారు.అనంతరం 5 వ అంగన్వాడీ కేంద్రం పరిధిలోని ఇండ్లలో పిచ్చి మొక్కలు, చెత్త, చేదారం లేకుండా, మొక్కల కుండీ లలో నీటి నిల్వలు లేకుండా డ్రై డే ని కూడా నిర్వహించారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేసిన విద్యార్థి జేపీసీ రాష్ట్ర అధ్యక్షుడు లోకేష్ యాదవ్



ఖమ్మం/వైరా ఆగస్టు 2 (అక్షరంన్యూస్)

తెలంగాణ నిరుద్యోగుల చిరకాల స్వప్నమైన జాబ్ క్యాలెండర్ ను అసెంబ్లీ లో ప్రకటించిన సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ను అసెంబ్లీ ఆవరణలో అభినదిస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు అధికసంఖ్యలో పాల్గొని మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ నిరుద్యోగులు, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల కోసమే ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ఎన్నికల ముందు ఈ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని పూర్తి చేసేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు లోకేష్ యాదవ్, చరణ్, గౌరీ సతీష్, లింగం, వెంకటేష్ చౌహాన్, శరత్ నాయక్, బాలకృష్ణనేత, సునీల్ కుమార్, జంగయ్య తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణ తీర్పుతో చొప్పదండిలో సంబురాలు



చొప్పదండి/ కరీంనగర్,ఆగస్టు 02 (అక్షరం న్యూస్ )

సుప్రీంకోర్టులో ఏడుగురు జడ్జిలతో కూడిన ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సమర్థిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాన్నిస్తూ తీర్పు ఇవ్వడంతో ఈరోజు చొప్పదండి పట్టణంలో డా.బీ. ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సదానందం ఆధ్వర్యంలో డా.బీ. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం పూలమాలలు వేసి,టపాకాయలు పేల్చి స్వీట్ల, పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల న్యాయమైన ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని విషాధికిరించి వర్గీకరణ పోరాటం న్యాయమైనదని సుప్రీంకోర్టు ఏడుగురి సభ్యుల ధర్మాసనం తీర్పునివ్వడంతో రాష్ట్రంలో మాదిగలు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగంగా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గుర్తించి గౌరవించి ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితాన్ని అందించిన సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని 30 సంవత్సరాలుగా గ్రామ గ్రామాన మాదిగ ఉప కులాలు ప్రజలను ఏకం చేసి ఢిల్లీ నడిబొడ్డున దండోరా మోగించి అలుపెరుగని పోరాటం చేసి సుప్రీంకోర్టు ద్వారా న్యాయఫలితాన్ని అందించిన మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ కి కృతజ్ఞతలు తెలియజేశారు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగంగా వీర మరణం పొందిన మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గౌరవించి ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగంగా ప్రతి రాజకీయ పార్టీ నాయకులు అంబేద్కర్ సంఘం అలాగే వివిధ ప్రజాసంఘాల నాయకులకు మద్దతుగా పాల్గొని అండగా నిలిచిన రాజకీయ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంట్లో ఒక్కొక్కసారి తినడానికి తిండి లేకున్నా భార్యా పిల్లల్ని విడిచిపెట్టి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఎప్పుడు పిలుపునిచ్చిన అందుకొని ప్రభుత్వాలకు వణుకు పుట్టించిన ఎమ్మార్పీఎస్ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కొత్తూరి మహేష్, నాయకులు కొత్తూరి నరేష్, ఏమ్మార్పీఎస్ నాయకురాలు రాజేశ్వరి,అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ అరవింద్, అంబేద్కర్ సంఘం నాయకులు పెద్దెల్లి ప్రభాకర్, పెద్దెల్లి సురేశ్ తోడేటి రత్నం,డేవిడ్, ఎనగందుల రాజయ్య, పెద్దెల్లి అనిల్, మాచర్ల శ్రీనివాస్, కొత్తూరి శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్, కనకం శ్రీనివాస్, కొత్తూరి శ్రీనివాస్,భూమయ్య,ఏలీయా,సుమన్,కుమార్,యుగంధర్, అంజయ్య, జానీ, సురేష్, బాబు, వెంకటస్వామి, రత్నయ్య, రాకేష్, వివేక్, సాలోమన్,ఉపేందర్, రిషి తదితరులు పాల్గొన్నారు

## తల్లి పాలు బిడ్డకి ఎంతో ఆరోగ్యకరం..

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

సాంస్కృతిక సారథి కళాకారుల పాటలతో ర్యాలీ..



ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 2 (అక్షరంన్యూస్)

తల్లి పాలు బిడ్డకి ఎంతో ఆరోగ్యకరమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. తల్లిపాతల్లిల వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖచే నిర్వహించిన ర్యాలీని పెవిలియన్ గ్రౌండ్ వద్ద కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. తల్లి పాల ప్రాముఖ్యతను తెలుపుతూ, నినాదాలు, సాంస్కృతిక సారథి కళాకారుల పాటలతో ర్యాలీ పెవిలియన్ గ్రౌండ్ నుండి జిల్లా ప్రధాన ఆసుపత్రి వరకు ప్రధాన రహదారి వెంబడి సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తల్లి పాలు తమ బిడ్డలకి చాలా ఆరోగ్యకరమని, ప్రసవించిన అర గంట లోపు ముర్రు పాలు పట్టించాలని, అవి లేత పసుపు రంగులో ఉంటాయని, పిల్లల రోగ నిరోధక శక్తిని పెంచుతుందని తెలిపారు. ఆరు నెలల వరకు తల్లి పాలే పట్టించాలని, ఆరు నెలల తర్వాత తల్లి పాలతో పాటు, అదనపు ఆహారం పెట్టాలని ఆయన అన్నారు. డబ్బా పాలు ఆరోగ్యానికీ హానికరమని, ఆరు నెలల వరకు నీరు, తేనే వంటి ఏ పానీయం పసి పిల్లలకు పెట్టకూడదని ఆయన తెలిపారు. గర్భవతులు మంచి పోషకాహారం తీసుకోవాలని, పప్పు ధాన్యలు, మాంస కృత్తులు ఎక్కువగా తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రాలలో గర్భవతులకు న్యూట్రిషన్ ఆహారం ఇస్తారని, అందరు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యత అందరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేపట్టాలని కలెక్టర్ అన్నారు. శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సైదులు, జిల్లా ప్రధాన ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, వైద్య ఆరోగ్య, సంక్షేమ శాఖల సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

## దళితబంధు లబ్దిదారులకు పథక పూర్తి లబ్దిని అందించేలా చర్యలు తీసుకోవాలి ..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 2 (అక్షరంన్యూస్)

దళితబంధు లబ్దిదారులకు పథక పూర్తి లబ్దిని అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో దళితబంధు చింతకాని మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి, పథక అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చింతకాని మండలంలో దళిత బంధు పథక అర్హులైన లబ్దిదారులందరికి పథక లబ్ది చేకూరేలా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని అన్నారు. మండలంలో 25 గ్రామాల నుండి 3462 మంది అర్హులైన లబ్ధిదారులను గుర్తించి దళితబంధు పథకం క్రింద వివిధ రకాల యూనిట్లను మంజూరు చేసి, గ్రౌండింగ్ చేయడం జరిగిందన్నారు. యూనిట్ల విలువను బట్టి, దళితబంధు పథక అర్హత మంజూరు మొత్తం నుండి నిధులను లబ్దిదారులకు అందజేయడం జరిగిందన్నారు. 1888 మంది లబ్దిదారులకు పూర్తి మొత్తం అందజేయగా, మిగతా వారికి వారి వారి ఎంపిక ప్రకారం మొత్తాన్ని అందజేశామన్నారు. యూనిట్, యూనిట్ ధర, ఇంకనూ దళితబంధు అర్హతలో చెల్లించాల్సిన మొత్తం, గ్రామాల వారీగా, లబ్ధిదారుల వారీగా నివేదిక సమర్పించాలన్నారు. లబ్దిదారులకు మంజూరు యూనిట్, ప్రస్తుతం దాని పరిస్థితి, లబ్దిదారుడు అట్టి యూనిట్ తో ఉపాధి పొందుతున్నది, ఇప్పటి వరకు మంజూరు పోనూ, మిగిలిన సొమ్ముతో ఏమి చేయదల్చుకున్నది, యూనిట్ సంబంధ ఉపకరణాలు లేదా మరో యూనిట్ మంజూరు విషయమై లబ్దిదారునితో చర్చించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి, లబ్దిదారునికి ఆర్థికాభివృద్ధి చేకూరేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, ఎస్సి కార్పొరేషన్ అసిస్టెంట్ ఎక్జిక్యూటివ్ అధికారి నవీన్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు/ చింతకాని మండల దళితబంధు పథక గ్రామ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పరిశుభ్రత, పచ్చదనం ప్రోత్సహించి..ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింది..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ఖమ్మం /తల్లాడ ఆగస్టు 2 (అక్షరంన్యూస్)

ఈ నెల 5 నుండి 9 వరకు 5 రోజుల పాటు చేపట్టే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివో లు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీవో లతో కార్యక్రమ నిర్వహణపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పరిశుభ్రత, పచ్చదనం ప్రోత్సహించి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమ విజయవంతానికి ప్రతిరోజు ఖచ్చితంగా పరిశుభ్రత చేపడుతూ, ఇంటి స్థాయి నుండి కమ్యూనిటీ స్థాయి వరకు మొక్కలు నాటాలన్నారు. ఆగస్టు 5న మొదటిరోజు, స్థానిక నాయకులు, స్వయం సహాయక సంఘాల, యువకులు, వార్డు కమిటీలతో సమావేశం, ర్యాలీ నిర్వహించాలన్నారు. ఇంటిస్థాయిలో వేరుచేయబడిన చెత్తను సేకరించి, కంపోస్టు ఎరువు తయారు చేయాలన్నారు. వీధులు, నివాస ప్రాంతాలు, ప్రజాసంస్థలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, బస్ స్టాప్ లు శుభ్రపరచడం చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. ఆగస్టు 6న త్రాగునీరు, వర్షపు నీటి సంరక్షణ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామం, వార్డుల్లోని త్రాగునీటి వనరులను శుభ్రపరచడం, క్లోరినేషన్ చేయడం చేయాలన్నారు. వర్షపు నీటి సంరక్షణ చేయని గృహాలను గుర్తించి తక్షణమే ఇంకుడుగుంతలు నిర్మించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. చెరువుల సమీపాన సమావేశాలు నిర్వహించి, చెరువుల పునరుద్ధరణ పనులు చేయాలన్నారు. 7 ఆగస్టు న కాల్వల, నీరు నిల్వ ప్రాంతాలు, గుంతలు పూడ్చడం చేపట్టాలన్నారు. అన్ని వర్షపు నీటి కాల్వలు శుభ్రపర్చలన్నారు. నీటి నిల్వను నివారించడానికి మట్టి కాల్వలు త్రవ్వడం, అన్ని మురికికాల్వలు, లోతట్టు ప్రాంతాలు పూడ్చడం చేయాలన్నారు. ప్రజా సంస్థలు, ప్రజాస్థలాలను శుభ్రపరచడం చేయాలన్నారు. ఆగస్టు 8న ఆరోగ్యం, వీధి కుక్కల సమస్యపై దృష్టి సారించాలని కలెక్టర్ అన్నారు. ఆగస్టు 9న గ్రామ పంచాయతీ, పట్టణ స్థానిక సంస్థలలోని గృహాలు ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించి, ఆవరణలో నిలిచిన నీటిని శుభ్రం చేయాలన్నారు. అన్ని కార్యాలయాలు డ్రై డే ను పాటించి, పటిష్టంగా అమలు చేయాలన్నారు. స్క్రాప్ దుకాణాలు, టైర్ పంక్చర్ షాపులు తనిఖీలు చేయాలన్నారు. శిథిలమైన భవనాలు, గోడలు, చనిపోయి ప్రమాదకర చెట్ల తొలగింపు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ, పట్టణ ప్రాంతాల్లో వనమహోత్సవం క్రింద గుర్తించిన అన్ని ప్రదేశాల్లో మొక్కలు నాటాలన్నారు. హోమ్ స్టెడ్ క్రింద ప్రతి ఇంటికి కనీసం 6 మొక్కలు పంపిణీ చేయాలన్నారు. ప్లాస్టిక్ ని నిషేధించాలని, ఫ్లెక్సీలు ప్లాస్టిక్ వాడొద్దని, క్లాత్ ఫ్లెక్సీలు వాడాలని ఆయన అన్నారు. ప్రకృతి వనాలు, పార్కుల్లో చనిపోయిన మొక్కలు రీప్లేస్ చేయాలని, వాడుకలో లేని వాటిని వాడుకలోకి తేవాలని కలెక్టర్ అన్నారు. ఇట్టి కార్యక్రమంతో ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని, కార్యక్రమాన్ని అన్ని శాఖల వారు సమన్వయంతో విజయవంతం కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, డిపివో హరికిషన్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి..సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -02(అక్షరం న్యూస్ )

వాహనదారులు రోడ్డు నిబంధనలను పాటించాలని, ప్రయాణ సమయాల్లో వాహన దారులు సరైన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి వాహనా దారులకు సూచించారు. ముస్తాబాద్ మండల కేంద్రం లో ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ తో కలసి ప్రధాన రహదారి గుండా వెళ్లే వాహనాలను తనిఖీ నిర్వహించారు.వాహనదారులు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లాల్సి వస్తుంది తెలిపారుఇకపై ఎవరైనా వాహనానికి సంబంధించిన పేపర్లు లేకుండా నెంబర్ ప్లేట్లు లేకుండా ట్రిపుల్ రైడ్ చేసిన మైనర్లకు వాహనాలు ఇచ్చిన చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా వాహనదారులకు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఏ విషయంలోనైనా పోలీసులు మీకు సహకరిస్తారని పోలీసులకు మీరు కూడా సహకరించాలని చట్టబద్ధంగా ఏ పనైనా పోలీసులు చేస్తారని చట్ట వ్యతిరేక పనులు చేస్తే మాత్రం కఠినంగా శిక్షించాల్సి వస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు

## మాజీ సర్పంచ్ ల అరెస్ట్ అప్రజాస్వామికం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -02(అక్షరం న్యూస్ )

ప్రభుత్వం వెంటనే పెండిగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలంటూ రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ముస్తాబాద్ మండలము నుండి వెళ్తున్న సర్పంచులను ముస్తాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు ఈ సందర్భంగా అరెస్ట్ అయినా సర్పంచ్ లు .అరెస్ట్ అప్రజాస్వామికం అని అన్నారు.గత ఐదు సంవత్సరాల నుంచి గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేసి ఒక్కొక్క సర్పంచ్ లక్షల్లో అప్పుల పాలయి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ఉన్నామన్నారు. మా యొక్క వేదనను గాంధేయ మార్గంలో ప్రభుత్వానికి తెలియపరుస్తామని హైదరాబాద్ సెక్రెటరేట్ ను ముట్టడించి మా బాధలని ప్రభుత్వం కు విన్నవించుకునే కార్యక్రమంలో భాగంగా వెళ్లే కార్యక్రమానికి పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాంఅన్నారు సర్పంచులు చేసిన పనులకు న్యాయంగా రావలసిన బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. న్యాయమైన డిమాండ్లకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించి ఆదుకోవాలని అన్నారు. అక్రమంగా సర్పంచ్ లను నిర్బంధించడాన్ని ప్రజలు ప్రజాస్వామికవాదులు మేధావులు నాయకులు కార్యకర్తలు ఖండించి మాకు అండగా నిలవాలని కోరుకుంటున్నమని అని అన్నారు అరెస్ట్ అయినా వారిలో గాండ్ల సుమతి, దమ్మ రవీందర్ రెడ్డి, తాడేపు జ్యోతి ఎల్లం లు ఉన్నారు .

## పరిశుభ్రత పచ్చదనం కోసం 'స్వచ్ఛదనం-పచ్చదనం'




హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 02(అక్షరం న్యూస్):

ప్రభుత్వం ఈ నెల 5 నుంచి 9 వరకు గ్రామాలు, పట్టణాలలో "స్వచ్ఛదనం-పచ్చదనం" కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరేశం అధ్యక్షతన ప్రత్యేకాధికారులు, పంచాయితీ కార్యదర్శులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ప్రత్యేకాధికారి ఎం. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా "స్వచ్ఛ ధనం- పచ్చదనం" కార్యక్రమం గూర్చి వివరించారు. తొలిరోజు స్థానిక నాయకులు, స్వయం సహాయక సంఘాలు, యువజన, వార్డు కమిటీలతో సమావేశాలు, ర్యాలీలు నిర్వహించనున్నారు. పారిశుద్ధ్యం, బహిరంగ ప్రదేశాలు, పాఠశాలలు, అంగన్వాడీలు, హస్టళ్లు, ఆరోగ్య కేంద్రాలు, బస్టాండ్ లు శుభ్రం చేయడం చేసే కార్యక్రమం చేస్తారు. 6 న త్రాగునీరు పరిస్థితి తెలుసుకునేందుకు బలహీన వర్గాల కాలనీలను సందర్శిస్తారు. 7న నివాస ప్రాంతాలలో మురుగు నీరు నిల్వకుండా చేయడం, ట్యాంకులు, మంచినీటి బావుల పరిశీలన తదితర పనులు చేపడతారు. 8న వీధి కుక్కల బెడదను లేకుండా చేయడం, డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం చేస్తారు. చివరి రోజు 9న గ్రామ పంచాయితీలలోని అన్ని కుటుంబాలు శుక్రవారం డ్రైడేగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం పీ ఓ నాగరాజు, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నిరసనలను ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఆగస్టు 2 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణం కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో మహిళా బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానించాడని సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన దానికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డీకే అరుణ ను బహిరంగ సభలో ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడు అని అవమానించలేదా.! కేటీఆర్ వద్దకు ఓ మహిళ తన బిడ్డల బతుకుతెరువు కొరకు వస్తే దేశం కోసం కన్నావా నాకోసం కన్నావా అని అవమానించలేదా.! హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మహిళ మాజీ గవర్నర్ ను తన లేఖను ముడ్డి కింద పెట్టుకున్నదని అవమానించలేదా.! గత మీ ప్రభుత్వం లో మహిళలకు క్యాబినెట్ మంత్రి పదవులు ఇవ్వక అవమానించలేదా.! మీరు మహిళలను డమ్మీ చేస్తూ అధికారం చలాయించలేదా.! కౌశిక్ రెడ్డి అసెంబ్లీ సమావేశాలలో మంత్రి సీతక్కను ఏక వచనముతో ఇంగిత జ్ఞానం లేదని అనలేదా.! ఇన్ని రకాలుగా మహిళలను అవమానించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళల గురించి మాట్లాడే హక్కు లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి మహిళలను గౌరవించే సంస్కారం ఉన్నదని అందుకనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కాని సంబోధించారని చెల్లె కవిత తీహార్ జైల్లో ఉంటే కేటీఆర్ కు హితబోధ చేస్తే పట్టించుకోలేని కేటీఆర్ మహిళల గురించి మాట్లాడే హక్కు లేదని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ రోజురోజుకు ఉనికి కోల్పోతుందని భయంతో అనవసరంగా దిష్టిబొమ్మలు, ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇకముందు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మలు గానీ ధర్నాలు గానీ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, పిసిసి మెంబర్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఎస్ సి సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వైద్య శివప్రసాద్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెలుముల స్వరూప, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి కల్లూరి చందన, మాజీ పిసిసి కార్యదర్శి గడ్డం నరసయ్య, యెల్లె లక్ష్మీనారాయణ, కాసర్ల రాజు, గొల్లపల్లి పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన..



ఖమ్మం/ వైరా ఆగస్టు 2 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ ఆఫీస్ లో చైర్మన్ సూతకాని జైపాల్ అధ్యక్షతన స్వచ్ఛదనం, పచ్చదనం" ప్రోగ్రాం మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జైపాల్ మాట్లాడుతూ 5నుండి 9న వరకు ఈ ప్రోగ్రాంలో త్రాగు నీటి సంరక్షణ, మురుగు కాల్వల శుభ్రత, గుంతలు పూడ్చుట, ఆరోగ్యం, వీధి కుక్కలపై దృష్టి సారించుట, ప్రభుత్వ సంస్థలు, ప్రజా స్థలాలను శుభ్రపరచడం పై దృష్టి సారించి 20 వార్డులలో ఈ కార్యక్రమాలు చేయాలనీ తెలిపారు. పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. ప్రతి ఇంటికి 4 5 మొక్కలు నాటాలన్నారు. కాలుష్య నివారణకు మొక్కలు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వేణు, వార్డు ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్, శానిటరి జవాన్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన ట్రైనింగ్ కలెక్టర్...



కరీంనగర్/చిగురుమామిడి/ఆగస్టు 02 అక్షరం న్యూస్:)

చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహం,కస్తూరి బాయ్ గాంధీ బాలికల వసతి గృహాన్ని శుక్రవారం ట్రైనింగ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్టల్స్ లలో విద్యార్థులకు కల్పిస్తున్న తాగునీరు,రోజు వారి భోజనాలు,దోమల నివారణకు కల్పిస్తున్న చర్యలు,క్రీడా సామాగ్రి మొదలైన మౌలిక వసతులను గురించి హాస్టల్స్ వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు,విద్యార్థుల హాజరు,రోజువారీ మెస్,పలు రికార్డులను పరిశీలించారు.హాస్టళ్లలో ఏవైనా మౌలిక సదుపాయాల సమస్యలు ఉంటే పై అధికారులకు తెలియపరిచాలన్నారు.ఈ సందర్భంగా వారివెంట తహశీల్దార్ ఎం రమేష్,మండల అభివృద్ధి అధికారి ఖాజా మొయినోద్దీ,ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ఐలు సంతోష్ కుమార్,అరుణ్ కుమార్,ఎంపిఓ శ్రావణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## చిగురుమామిడి తహసీల్దార్ గా రమేష్



కరీంనగర్/చిగురుమామిడి /ఆగస్టు 03 (అక్షరం న్యూస్): చిగురుమామిడి తహసిల్దార్ గా ఏం రమేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ అర్బన్ తహసీల్దార్ గా విధులను నిర్వహించిన బదిలీపై చిగురుమామిడికి వచ్చారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికి, అలాగే మెరుగైన సేవలు అందించేలా తన వంతు సహకారం అందిస్తానని తహసీల్దారు రమేష్ పేర్కొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్ట్ 02(అక్షరం న్యూస్):

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం అని భీమదేవరపల్లి మండల సిడిపిఓ స్వరూప రాణి అన్నారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ముల్కనూర్ గ్రామంలో సూపర్వైజర్ సుశీల ఆధ్వర్యంలో బాలింతలకు, గర్భిణీలకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. సిడిపిఓ స్వరూప రాణి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు 6 నెలల పాటు పిల్లలకు తల్లిపాలు సంపూర్ణ ఆరోగ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్, అంగన్వాడి టీచర్లు శోభారాణి, అన్నపూర్ణ, లలిత, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల చేతులలో గోరెంటాకు పంట..



ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 2 (అక్షరంన్యూస్)

ఖమ్మం: స్థానిక గుట్టల బజార్ లోని శ్రీ రామకృష్ణ విద్యాలయం లోని పిల్లల చేతుల కు పండిన గోరెంటాకు ను చూసి విద్యార్థినీ విద్యార్థులు మురిసిపోయిన వైనం చాలా చూడ ముచ్చటగా ఉన్నది . శుక్రవారం పాఠశాల లో ఆశాడమాసం గోరెంటాకు సంబరాలు అంబారాన్ని అంటాయి . వాతావరణ మార్పు కు అనుగుణం గా మన పెద్దలు చెప్పిన ఎన్నో సాంప్రదాయాలు లో ఈ గోరెంటాకు సాంప్రదాయం ఒకటి , పిల్లలకు మన సాంకృతి సంప్రాదాయాలను పరిచయం కూడా అవసరం అని పాఠశాల ప్రధానాచార్య సంతోషా గౌతం అన్నారు . పాఠశాల ఆచార్యులు , పిల్లలు కలిసి సంబరం చేసుకున్నారు .

## నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన..

**పాలేరు పాత కాలువ, భక్తారామదాసు ఆయకట్టుకు నీటి విడుదల..**

**తిరుమలాయపాలెంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..**



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 2 (అక్షరంన్యూస్)

ఖమ్మం: తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గంలో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు పాలేరు రిజర్వాయర్ నుంచి పాత కాలువ కు జలాలను విడుదల చేస్తారని పేర్కొన్నారు. అనంతరం భక్త రామదాసు ప్రాజెక్టు కు ఎర్రగడ్డ తండా వద్ద కూసుమంచి, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాలకు జలాలను విడుదల చేస్తారని తెలిపారు. సాయంత్రం 4:30 గంటలకు తిరుమలాయపాలెం ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత సాయంత్రం ఐదు గంటల నుంచి ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## మున్సిపాలిటీ పరిధి సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం



హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్)

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చౌటుప్పల మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ లో పోరుబాట కార్యక్రమంలో వచ్చినటువంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వచ్చినటువంటి 21 సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహ ఎం.డి పాషా మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధి లింగారెడ్డిగూడెంలో స్మశాన వాటిక సంబంధించి స్నానాలు గదులు లేక మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, లింగోజిగూడెం గ్రామంలో సర్వీస్ రోడ్డు స్మశాన వాటిక స్నానాలకు గదులు సీసీ రోడ్డు సౌకర్యం కల్పించాలని, తంగడిపల్లిలో 15వ వార్డు ఎస్సీ కాలనీలో డ్రైనేజ్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, డ్రైనేజీ నిర్మాణం వెంటనే చేపట్టాలని సిసి రోడ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నాగులకుంట సుందరీకరన పనులను వెంటనే ప్రారంభించాలని, మినీ ఇండోర్ స్టేడియం గాంధీ పార్క్ అభివృద్ధి పనులను ప్రారంభించాలని, 10 వ వార్డులో బీసీ కమ్యూనిటీ హాల్ ని వెంటనే నిర్మించాలని, చౌటుప్పల పెద్ద చెరువు స్మశాన వాటికకు పోవడానికి సిసి రోడ్డు మంజూరైనప్పటికీ పనులు పెండింగ్లో ఉన్నందున వెంటనే పనులు పూర్తి చేయాలని, పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గా చేయాలని, బంగారు గడ్డలో స్మశానవాటికలో నిర్మించిన గదులను పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని, అర్హులైనటువంటి వాళ్లకు పింఛన్లు అందించాలని, రేషన్ కార్డులు, ఇండస్థలాలు ఇవ్వాలని, చౌటుప్పల్ లో గతంలో దివిస్ వారు ఉచిత మంచినీటి సౌకర్యం కోసం నిర్మించిన సెంటర్లను వెంటనే పునరుద్ధరించి ప్రజలకు మంచినీటి అవకాశాన్ని కల్పించాలని,14వ వార్డులోని పాటి మీది ఆంజనేయ స్వామి ఏరియాలో నాలుగు ఫీట్ల మట్టి పోసి మట్టిపై నిర్మించిన మురికి కాలువ వల్ల ప్రజలకు ఉపయోగ లేదని, తక్షణమే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్, మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల ధర్మయ్య, మున్సిపల్ కమిటీ సభ్యులు ఉష్కాల శ్రీనివాస్, బత్తుల దాసు, గోషిక కరుణాకర్, బొడ్డు అంజిరెడ్డి, భావనపల్లి స్వామి, ఎర్ర ఉషయ్య, పరిణే ధర్మారెడ్డి, బొమ్మ కంటి కృష్ణ, నెల్లికంటి నరసింహ, కలకుంట్ల శివ, చప్పిడి శ్రీనివాస్ రెడ్డి, గోష్క స్వామి, చికూరి ఈదయ, ముగుదాల రాములు, తోర్పునూరి మల్లేష్, దాసరి ప్రకాష్, గునుకుల మహేష్, గుణముని రాములు, బత్తుల రమేష్, ఎండి పాషా, నల్ల రమేష్, ఎండి కాసిం, యుగంధర్ రెడ్డి, అంతటి లింగమ్మ, బొల్లం లక్ష్మమ్మ, ఎస్ కే బాబు, జాజుల బిక్షపతి, డొంకల యాదగిరి, అచ్చి నీకిష్టయ్య, తూర్పాటి గణేష్, కృష్ణవేణి, వాణి, నందిని, జాల మైసయ్, మండారి నరసింహ, బావుండ్లపల్లి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆసుప్రతిలో బోనాల వేడుకలు



హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్)

శుక్రవారం గాంధీ ఆసుపత్రి టీఎన్జీవో యూనియన్ ఆధ్వర్యంలో ఆషాడ మాస బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. మెయిన్ బిల్డింగ్ నుంచి ఆసుపత్రి ఆవరణలో ఉన్న శ్రీబంగారు మైసమ్మ ఆలయం వరకు పోతరాజుల నృత్యాలు, డప్పు చప్పుళ్ళతో ఊరేగింపు నిర్వహించారు. బోనాలను నెత్తిన ఎత్తుకొని వెళ్ళిన గాంధీ మహిళ ఉద్యోగులు బంగారు మైసమ్మకు బోనాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్ఎన్ రాజకుమారి, ఆర్ఎంఓ-1 డా. శేషాద్రి, రాష్ట్ర టీఎన్జీవో ప్రెసిడెంట్ జగదీష్, జనరల్ సెక్రటరీ ముజీబ్ లు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల వేడుకల్లో ఆసుపత్రి ఏడీ ఫ్లోరెన్స్ మెర్లిన్, ఆఫీస్ సూపరింటెండెంట్ రామయ్య, హైదరాబాద్ టీఎన్జీవో సెక్రటరీ విక్రం, గాంధీ యూనిట్ ప్రెసిడెంట్ ప్రభాకర్, సెక్రటరీ ప్రసన్న, ప్రతినిధులు శ్రవన్, భావన, విశ్వనాథ్, జనార్ధన్, గాంధీ ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

## అవయవ దానంతో మరికొందరికి పునర్జన్మ ఇవ్వోచ్చు...

- **గాంధీలో జాతీయ అవయవ దాన దినోత్సవం**




- **రాష్ట్రంలోని డోనర్స్? ఫ్యామిలీస్? కి సన్మానం**

హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్)

బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల ఆర్గాన్స్ ను డోనేట్ చేయడం ద్వారా మరికొందరికి పునర్జన్మ ఇవ్వవచ్చని జీవన్ దాన్ చైర్ పర్సన్ డీ.ఎం.ఈ డాక్టర్ ఎన్.వాణీ అన్నారు. శుక్రవారం నేషనల్ ఆర్గాన్స్ డోనర్స్ డే సందర్భంగా గాంధీ మెడికల్ కాలేజీలో జీవన్ దాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అవయవాల దాతల కుటుంబాలను సత్కరించి, ప్రశంసాపత్రాలను అందచేశారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల అవయవాలను దానం చేయడానికి ముందుకు వచ్చిన వారి కుటుంబసభ్యుల సేవా భావం, సామాజిక బాధ్యతను అందరు అభినందించాల్సిందేనని ఆమె అన్నారు. జీవన్ దాన్ కో చైర్మన్, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, జీవన్ దాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ స్వర్ణలత, గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. ఇందిర, గాంధీ సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్ఎన్ రాజకుమారి, నెఫ్రాలజీ హెచ్డీ డా. మంజూష లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్రెయిన్ డెడ్ కారణంగా మెదడు చనిపోయిన వ్యక్తుల ఆర్గాన్స్ ను జీవన్ దాన్ లో అప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి డోనెషన్ గా ఇవ్వడం జరుగుతుందన్నారు. నిమ్స్ , ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో జీవన్ దాన్ ట్రస్ట్ ద్వారా 2022 జూలై నుంచి 2023 మార్చి వరకు బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల ఆర్గాన్స్ డోనేట్ చేసిన 143 మంది దాతల ఫ్యామిలీ మెంబర్స్కు సన్మానం చేశారు. ఉత్తమ సేవలందించిన రాష్ట్ర జీవన్ దాన్ ట్రస్ట్ కు నాలుగు జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయన్నారు. ఈసందర్భంగా బ్రెయిన్ డెడ్ తో చనిపోయిన తమవారిని తలుచుకొని ఆయా కుటుంబాల సభ్యులు కన్నీరు కార్చారు. తమ వారి అవయవాలు ఇంకొందరికి అమర్చి వారి ప్రాణాలను నిలబెట్టడం గొప్ప విషయమన్నారు. తమను గుర్తుంచుకొని, సన్మానించడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు.

## మేడ్చల్ జిల్లాలోని గ్రామాలను యాదాద్రి జిల్లాలో కలపాలని మలిపెద్ది సుదీర్ రెడ్డి కుట్ర...

**ముఖ్యమంత్రికి లేఖ రాసిన బిజెపి నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి..**

హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్)



మేడ్చల్ జిల్లాలో ఉన్న గ్రామలను యాదాద్రి జిల్లాలో కలుపాలని మలిపెద్ది సుదీర్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని బిజెపి నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ మేరకు ముఖ్యమంత్రి లేఖ రాశారు.మేడ్చల్ జిల్లా కలెక్టర్ పై ఒత్తిడి తెస్తున్నారని బిజెపి నేను సీఎం రేవంత్ రెడ్డి నా తమ్ముడు నేను చెప్పినట్లు మీరు చేయాలని అధికారులపై వత్తిడి తెస్తున్నారు.మలిపెద్ది సుదీర్ రెడ్డి అనైతిక, అవగాహన రాహిత్యంతో తీసుకునే నిర్ణయాలతో ప్రజలకు తీరని నష్టం జరుగుతుంది.రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలో భాగంగా ఉన్నప్పటికి మేడ్చల్ జిల్లాలో శివారు గ్రామాలు ఎలాంటి అభివద్ధికి నోచుకోలేదు.గత పదేండ్ల కేసీఆర్ పాలనలోను ఈ ప్రాంతాలను తీవ్ర నిరాధరణకు గురి అయ్యాయి. మీరు ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన ఈ ప్రాంతంలోని గ్రామాలకు మీరు అన్యాయం చేస్తారని మేము భావించడం లేదు. కానీ సుదీర్ రెడ్డి తన స్వార్థం కోసం, రాజకీయ ప్రయోజనాల కోసం ఇక్కడి ప్రజల అభిష్టాలకు విరుద్ధంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ పై వత్తిడి తెస్తూ మేడ్చల్ జిల్లాలోని గ్రామాల భవిష్యత్తును అందాకారంలోకి నెట్టివేసే ప్రయత్నం చేస్తున్నారు. సుదీర్ రెడ్డి చర్యల వలన తమరికి ఓట్లు వేసి ఎంపీగా గెలిపించిన మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుంది. ప్రభుత్వం సుధీర్ రెడ్డి అతితెలివితో అనైతికంగా చేస్తున్న ప్రతిపాధనలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటే కొద్ది రోజుల కిందటి వరకు మీరు ప్రాతినిధ్యం వహించిన మేడ్చల్ జిల్లా పరిధిలోని ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. ఈ విషయాన్ని మీరు నియమించిన క్యాబినెట్ సబ్ కమిటీ దృష్టిలో పెట్టి ఘట్కేసర్, కీసర, శామీర్పేట్, మేడ్చల్, మూడుచింతలపల్లి మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు మేలు చేస్తారని ఆకాంక్షిస్తున్నాము. మేడ్చల్ జిల్లా పరిధిలోని గ్రామాలను ఎట్టి పరిస్థితుల్లో కూడా యాదాద్రి జిల్లాలో కలుపవద్దు. మేడ్చల్ జిల్లాలోనే ఉంచాలి. మీరు మున్సిపాలిటీ చేసినా, జీహెచ్ఎంసీలో విలీనం చేసినా మాకు అభ్యంతరం లేదు. కానీ జిల్లా మారిస్తే మాత్రం మేము ప్రత్యక్ష పోరాటం చేస్తాము. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఇక్కడి ప్రజల అభిష్టాలకు విరుద్ధంగా ఉంటే మాత్రం ఇక్కడి ప్రజల ప్రతిఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుంది.

## మందకృష్ణ మాదిగ పోరాటం చరిత్రలో నిలిచిపోతుంది: బోయ లింగస్వామి



హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్) రాష్ట్రాలవారీగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేసుకోవచ్చునని సుప్రీంకోర్టులో తీర్పు వచ్చిన సందర్భంగా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం. చేసి టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాము పాల్గొని మాట్లాడుతూ, 30 సంవత్సరాలుగా నమ్ముకున్న సిద్ధాంతం కోసం అలుపెరుగని మొక్కవోని దీక్షతో పోరాటం చేసి నేడు మాదిగ జాతి విజయం సాదించింది అంటే అది కేవాలం మందకృష్ణ మాదిగ పోరాట పలిత మేనని ఇలాంటి వ్యక్తులు జాతిలో పుట్టడం మాదిగ జాతి గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ బోయ లింగస్వామి. నాయకులు బోయ సంజీవ. బోయ నరసింహ. బోయ యాదయ్య. బర్రె శంకరయ్య కాకి జ్యోతిబాస్, బోయ వెంకట్, చేకూరి బాబు. బోయ నిరంజన్, బోయ సంపత్, ఎండి ఖాదర్, బోయ అరవింద్. బోయ రాజు. బోయ జోసెఫ్. బోయ రాఖేష్, ఎండి అజిజ్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీ ఫోటో కి పాలాభిషేకం



హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్)

మండల కేంద్రంలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీల కుల విభజనకు అనుకూల ప్రకటన చేసిన సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీ ఫోటోకి పలాభిషేకం చేయడమైనది. మైలారం గ్రామ మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ జెండా భుజాన మోస్తూ ఎస్సీల వర్గీకరణ కొరకు నిరంతర పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు, ఎస్సీ ఎస్టి రిజర్వేషన్ల వర్గీకరణ సాధించినందుకు హార్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైలారం గ్రామం మాజీ ఎంపిటిసి గడిపే విజయ్, ఎమ్మార్పీఎస్ నాయకులు అరికెళ్ల దేవయ్య, మస్క సదయ్య, కొమ్ముల శివ, అరికెళ్ల విజయ్ నాయకులు పసుల ప్రవీణ్, కుతాటి రమేష్, నమిత బాజీ ,అశోక్, మారేపల్లి క్రాంతి , మారేపల్లి సుధాకర్, రాజయ్య పాల్గొన్నారు.

## గుడుంబా అమ్మితే రేషన్ నిలిపివేస్తాం

**ఏసీపీ కిషోర్**



హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్)గుడుంబా అమ్మకాలు వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,రేషన్ కార్డు నిలిపివేయడం పాటు ప్రభుత్వం పథకాల లబ్ధి నిలిపివేస్తామని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ గుడుంబా అమ్మకదారులను హెచ్చరించారు.శుక్రవారం ఆత్మకూరు పోలీస్ ఆధ్వర్యంలో , రెవిన్యూ, కరెంటు, మండలం పరిషత్, ఎక్సైజ్ శాఖ అధికారులు సంయుక్తిగా గుడుంబా అమ్మకదారులకు, తయారుదారులకు అవగాహన సదస్సుఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గుడుంబా అమ్ముకదారుల ఆర్థిక స్థితిగతులను అధికారులు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఏసీపీ మాట్లాడుతూ గుడుంబా తాగడం వల్ల అనారోగ్యం పాలై అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయి రోడ్డున పడుతున్నాయని, అంతేకాకుండా గుడుంబా సెంటర్ నిర్వహిస్తున్న వారి పిల్లల పై కూడా ప్రభావం పడుతుందని, ఆరోగ్యకరమైన సమాజానికి, గుడుంబా శత్రువుగా పరిగణించాలని, గుడుంబా అమ్మడం తయారు చేయడం మానివేయాలన్నారు. ఎవరైనా గుడుంబా సెంటర్లు నిర్వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

గుడుంబా అమ్మితే నీటి సరఫరా నిలిపేస్తాం:- ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి

గ్రామాల్లో గుడుంబా శంకర్ నిర్వహిస్తే వారి కుటుంబాలకు నీటి సరఫరా నిలిపివేస్తామని గుడుంబా అమ్మడం చట్ట వ్యతిరేక పని అని గుడుంబా అమ్మడం మానేసి దీనికి ప్రత్యామ్నాయంగా మరో ఉపాధి అవకాశాన్ని అన్వేషించాలని, ప్రభుత్వం స్వయం ఉపాధికి ఆర్థిక సాయం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు.

గుడుంబా అమ్మినవారి కుటుంబాలకు గృహజ్యోతి లబ్ధి రద్దు చేస్తాం :- విద్యుత్ శాఖ అధికారి రవికుమార్

గుడుంబా నమ్మిన వారి కుటుంబాలకు గృహ జ్యోతి పథకం ద్వారా పొందుతున్న సబ్సిడీని నిలిపివేస్తామన్నారు. గుడుంబా అమ్మకాలు జరుపవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో,అబ్కారీ శాఖ సిఐ తాతాజీ, ఆత్మకూరు తాసిల్దార్,జగన్మోహన్ రెడ్డి, దామెర మండల తాసిల్దార్ జ్యోతి, ఆత్మకూర్ సిఐ,సంతోష్ కుమార్, దామర, ఆత్మకూరు మండలాల అధికారులు పాల్గొన్నారు.

## యువకుడిపై గొడ్డలితో దాడి

హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్)ఇంటి పక్కన స్థలం విషయంలో



యువకుడిపై వ్యక్తి గొడ్డలితో దాడి చేసిన సంఘటన ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది . స్థానికులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.గ్రామానికి చెందిన ఉమ్మల్ల అరుణ ఇటీవల ఇంటి నిర్మాణం పనులు పూర్తి కావడంతో గోడలకు ప్లాస్టింగ్ చేయడానికి కూలీలను పంపించగా అరుణ ఇంటి పక్క స్థలం లేదని ఇంటి పక్కన ఉండే ముదిగురి రాజు తీవ్ర పదజాలంతో దూషించి గొడవకు దిగగా 15 రోజుల క్రితం అరుణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు సమస్య పరిష్కారం కాకపోవడంతో స్థానిక కుల పెద్ద మనుషులు శుక్రవారం పంచాయతీ చేయగా అరుణ ఇంటి పక్కన ఫిట్ స్థలం ఉందని గోడలకు ప్లాస్టింగ్ చేసుకోవచ్చని పెద్ద మనుషులు తీర్మానం చేయగా రాజు ఒప్పుకున్నాడు కానీ శుక్రవారం సాయంత్రం అరుణ ను ఆమె కుమారుడు సందీప్ ను తీవ్ర పదజాలంతో దూషిస్తూ గొడ్డలితో వెళ్లి అరుణపై దాడి చేసి ఆమె కుమారుడు ఉమ్మల్ల సందీప్ తలపై గొడ్డలితో గట్టిగా దెబ్బ వేయడంతో తల పగిలి తీవ్రంగా రక్తస్రావం అయింది వెంటనే కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి 108 అంబులెన్స్ లో ఎంజీఎం ఆసుపత్రి తరలించారు.

## సర్పంచుల అరెస్ట్

హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్)



చింతకాని మండల పరిధిలోగ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీని ముట్టడించడానికి బయలుదేరిన చింతకాని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కన్నబోయిన కుటుంబరావు, లచ్చగూడెం గ్రామ సర్పంచ్ గురిజాల ఝాన్సీ, నరసింహ పురం గ్రామ సర్పంచ్ దొడ్డ ప్రమీలను అరెస్టు చేసి స్టేషన్ కు తరలించిన పోలీసులు..

## పంచాయితీ కార్యదర్శి కి వీడ్కోలు సన్మానం

హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్)



శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మాజీ సర్పంచ్ ఆకుతోట రాజేష్, ఆకుతోట సమ్మిరెడ్డి, ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాయికంటి రాజు బదిలీపై వెళ్లిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా రాయికంటి రాజు గ్రామానికి చేసిన సేవలను, అతని హయాంలో ఉత్తమ గ్రామ సర్పంచ్, ఉత్తమ గ్రామ పంచాయతీ, ఉత్తమ కార్యదర్శి, ఇంకా మరెన్నో విశిష్టమైన అవార్డులను తీసుకోవడం జరిగిందని వారు గుర్తు చేసుకున్నారు. కార్యదర్శి రాజు సేవలు మరవలేనివని గ్రామ ప్రజలందరూ గుర్తు చేసుకుంటూ ఘనంగా వీడ్కోలు పలకడం జరిగింది

## మాజీ సర్పంచులను అక్రమ అరెస్ట్..

**ప్రభుత్వం అక్రమ అరెస్ట్ లతో సర్పంచుల పోరాటం ఆపలేరు రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు సాయిలు**



హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్)

టేక్మాల్ మండల మండల వ్యాప్తంగా తాజా మాజీ సర్పంచులను శుక్రవారం ఉదయం నుంచే పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చలో అసెంబ్లీ కార్యక్రమానికి తాజా మాజీ సర్పంచ్లు పిలుపునిచ్చారు. దీంతో మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు. సర్పంచులకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. గత ఐదు సంవత్సరాల నుండి గ్రామాలలో అభివృద్ధి చేసిన పనుల బిల్లులను అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని సీఎం రేవంత్ రెడ్డి సర్పంచ్లకు పెండింగ్ బిల్లులు చేస్తామని అని చెప్పి ఇపుడు ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో సర్పంచుల కోసం ప్రస్తావించకపోవడంతో మాజీ సర్పంచులందరూ చేలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులు అభివృద్ధి పనులు చేసిన బిల్లులు తక్షణమే కేటాయించలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పలు గ్రామాల తాజా మాజీ సర్పంచులు సుప్రజా భాస్కర్, సత్యనారాయణ, శ్రీనివాస్, సంగయ్య, శివ కుమార్,గోపాల్, రాజు,నాయకులు తదితరులు ఉన్నారు

## ఆటో డ్రైవర్ లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్)

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ పోలీస్ అధ్వర్యంలో పట్టణంలోని ఆటో డ్రైవర్ లకు అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ సిఐ వేణు గోపాల్ మాట్లాడుతూ.. డ్రైవర్ లు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, సిగ్నల్స్ దగ్గర, కూడల్ల వద్ద నెమ్మదిగా వెళ్లాలని, వాహనాలు ఫిట్నెస్ గా ఉంచుకోవాలని, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. ట్రాఫిక్ ఎస్సై లు రామచంద్రం, మల్లేష్, ఏ ఎస్సై సందాని, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్ లు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం (2005)రాష్ట్ర కమిషనర్లను తక్షణమే నియామించాలి : ఆర్టీఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాపోలు లింగస్వామి శాలివాహన

**చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆర్ టి ఐ రక్షక్ ఎనలేని కృషి లి**

హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్)




సమాచార హక్కు చట్టం (2005) రాష్ట్ర కమిషనర్లను తక్షణమే నియమించాలని ఆర్ టి ఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రాపోలు లింగస్వామి శాలివాహన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎల్బీనగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రాపోలు లింగస్వామి మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం%శ్రీ% 2005) చట్టం వచ్చి 18 సంవత్సరాలు అవుతున్న గాని సామాన్య ప్రజలకు రోజు రోజుకి అందని ద్రాక్షగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం గానీ ప్రజలకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమవడంతో నేటి వరకు కూడా సామాన్య ప్రజలకు ఈ చట్టం పైన అవగాహన లేకుండా పోయిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మా ఆర్ టి ఐ రక్షక్ కార్యకర్తలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి సూచిక బోర్డులను పరిశీలించి బోర్డులు లేనియెడల నూతన బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు దృష్టికి తీసుకెళ్లినా కానీ సూచిక బోర్డులను సైతం ఏర్పాటు చేయడంలో కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. దింతో సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారులు తమకు కావలసిన సమాచారాన్ని ఏ కార్యాలయంలో ఈ అధికారిని కలిసి దరఖాస్తు చేసుకోవాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆర్ టి ఐ రక్షక్ సమాచార హక్కు చట్టాన్ని గ్రామ స్థాయి వరకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తుందన్నారు. దరఖాస్తుదారులు కోరినటువంటి సమాచారాన్ని స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని ఇవ్వడంలో కూడా అధికారులు కొంతమంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.చట్టాన్ని దీంతో చట్టం నీరు కారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర కమిషనర్ లేకపోవడంతో దరఖాస్తు దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనైనా సమాచార హక్కు చట్టాన్ని రాష్ట్ర కమిషనర్ను తక్షణమే నియమించి చట్టాన్ని ప్రతిష్టంగా అమలయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో కవిగా, రచయితగా ప్రజలను చైతన్యవంతం చేసింది మోహన్ బైరాగి...

**కార్మికుల కోసం శ్రామిక మార్గం మాసపత్రికను ఆవిష్కరించడం అభినందనీయం...**



హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్)

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి కవిగా, రచయితగా ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించి కార్మికుల కోసం శ్రామిక మార్గం అనే మాసపత్రికను ఆవిష్కరించడం అభినందనీయమని సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమామహేష్ అన్నారు.జగద్గిరిగుట్ట బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద శ్రామికమార్గం మాస పత్రికను ప్రజాసంఘాల ఆధ్వర్యం లో ఆవిషరించడం జరిగింది. మున్సిపల్ మహిళా కార్మికులు గీతా నాయక్, బిక్లి నాయక్, పుష్పా, దాస్లి, అలివేలు ఆవిష్కరించి కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) రాష్ట్ర నాయకులు ఏసురత్నం, సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఏసు రత్నం మాట్లాడుతు..తెలంగాణ ఉద్యమకారుడు, కవి రచయిత మోహన్ బైరాగి సంపాదకుడు గా వెలువడుతున్న శ్రామిక మార్గం మాసపత్రికను భవన నిర్మాణ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, వేలాది శ్రామిక ప్రజలు నివసించే జగద్గిరిగుట్టలో మున్సిపల్ మహిళా కార్మికుల చేతుల మీదుగా ఆవిష్కరించడం అభినందనీయమని అన్నారు. సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతు.. గత ముప్పై ఏళ్లుగా కవిగా రచయితగా ఉద్యమకారుడుగా ప్రజా రాజకీయాలో ఉన్న మోహన్ బైరాగి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రామికమార్గం మాస పత్రిక మరింత అభివృద్ధి చెంది శ్రామిక జన పక్షపాతిగా తన ప్రయాణం కొనసాగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. పత్రిక అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో హరినాథ్ రావు, రాములు, ప్రవీణ్, ప్రభాకర్, ఆవుల నాగరాజు, వెంకటేశ్వరరావు, ప్రవీణ్, వెంకటేష్, సోమయ్య, జర్నలిస్టులు డప్పు రామస్వామి, వెంకట్ మున్సిపల్ వర్కర్లు, అసంఘటిత రంగ కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన అందరికి మోహన్ బైరాగి దన్యవాదాలు తెలియజేసారు.

## ప్రజలకు మెరుగైన వైద్య అందించేందుకు సమీక్షా సమావేశం

### రాధికా గుప్తా, IAS, అదనపు కలెక్టర్ ULB,వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి



హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్)

జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారుల సమావేశ మందిరం, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, అంతాయిపల్లిలో జరిగిన అత్యవసర సమీక్షా సమావేశంలో రాధికా గుప్తా, %×ూూ%, అదనపు కలెక్టర్ (%ఖూదీ%), ఈ క్రింది సూచనలను అందించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ (%ఖూదీ%), జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షత వహించారు, అలాగే అన్ని డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారులు మరియు వైద్య అధికారులు హాజరయ్యారు.రాధికా గుప్తా, %×ూూ%, అదనపు కలెక్టర్ (%ఖూదీ%), ఈ క్రింది అంశాలను ఆదేశాలిచ్చారు :ప్రతి శుక్రవారం డ్రై డేను కచ్చితంగా పాటించి పారిశుధ్యం, పరిశుభ్రత పాటించాలన్నారు.సీజనల్ వ్యాధుల నివారణ దృష్ట్యా ఆరోగ్య సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు సమగ్ర జ్వర సర్వేలు నిర్వహించాలి.లైన్ డిపార్ట్‌మెంట్ల సమన్వయంతో చురుకైన వ్యూహాల ద్వారా వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడానికి చర్యలు తీసుకోవాలి.

నివారణ చర్యలు మరియు అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఆరోగ్య అవగాహన శిబిరాలు నిర్వహించాలి. వైద్యాధికారులందరూ మెడికల్ స్టాక్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసేలా చూసుకోవాలి.సమీక్షా సమావేశంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి మాట్లాడుతూ..

రోగి భద్రతను నిర్ధారించడానికి అన్ని మందులు గడువు తేదీల కోసం ప్రతిరోజూ తనిఖీ చేయాలి.%చీజణ% (నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్) నిర్వహణ కోసం మందులు 24/7 అందుబాటులో ఉండాలి.వచ్చే వారంలోగా ఖాళీగా ఉన్న ఆరు స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయనున్నారు.డెంగ్యూ రిపోర్టులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి. ప్రస్తుత డెంగ్యూ పాజిటివిటీ రేటు జనాభా విభాగంలో 6.7 కేసులుగా ఉంది.ఒక్కో శిబిరంలో కనీసం 100 మంది రోగులకు పరీక్షలు నిర్వహించాలి.రెండు ఔట్ పేషెంట్ రిజిస్టర్లు, రెండు రెఫరల్ రిజిస్టర్లు నిర్వహించాలి. ఆరోగ్య శిబిరాలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు జరుగుతాయి.గరిష్ట కవరేజీని నిర్ధారించడానికి అధిక ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో శిబిరాలు నిర్వహించాలి.కార్యకలాపాలు సజావుగా జరిగేలా చెక్కర్లను వీలైనంత త్వరగా నియమించాలి.ప్రతి ఏఎన్ఎం వారి నిర్దేశిత ప్రాంతాల్లో 50 ఇళ్ల సర్వే పూర్తి చేయాలి.ఈ క్రింది తేదీలలో క్యాన్సర్ అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ టి.రఘునాథ్ స్వామి ప్రకటించారు మరియు ఈ శిబిరాలను ఉపయోగించుకునేలా ప్రజలకు తెలియజేయాలని వైద్యాధికారులను ఆదేశించారు:ఆగస్టు 6వ జవహర్‌నగర్ పీహెచ్‌సీలోఆగస్టు 8 బాలానగర్ పీహెచ్‌సీలోఆగస్టు 13న మల్కాజిగిరి పీహెచ్‌సీ, %ు% షాపూర్‌నగర్ పీహెచ్‌సీ

## మానవత్వం చాటుకున్న మెపా:

- చిన్నారుల భవిష్యత్ కు పోస్టల్ డిపాజిట్..
- వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్



హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్)

ప్రార్థించే పెదవుల కన్నా....సహాయం చేసే చేతులు మిన్న

అన్న మదర్ తెరిసా పదాలు గుర్తుకొస్తున్నాయి. కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మౌటంరాజేష్ ఇటీవల చేపల వేటకు వెళ్లి మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ విషయం తెలుసుకున్న మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ,కార్యవర్గ సభ్యులు బాధిత కుటుంబానికి సహాయం అందించాలనే ఉద్దేశ్యంతో ఎంతోమంది మంచి మనసుతో సహృదయంతో వారికి తోచిన డబ్బులను మెపా సభ్యులకు ఫోన్ పే గూగుల్ పే ద్వారా సేకరించి 50వేల రూపాయలను శుక్రవారం కమలాపూర్ మండల కేంద్రానికి విచ్చేసి బాధిత కుటుంబానికి భరోసా ఇస్తూ ఇద్దరు చిన్నారుల పేరిట పోస్టల్ డిపాజిట్ చేస్తున్నట్లు మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపల వేటకు వెళ్లి మృతి చెందిన బాధిత కుటుంబాన్ని కూలిపోయిన ఇల్లు ఇద్దరు చిన్నపిల్లలను చూసి చలించిపోయి. ఇద్దరు చిన్న పిల్లల భవిష్యత్తు కూడా సహాయ సహకారాలు అందిస్తామని,చదువుకోసం ఎల్లపుడూ సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శులు దండు చిరంజీవి ముదిరాజ్ సింగారపు రామకృష్ణ ముదిరాజ్ నీరటి రాజు ముదిరాజ్ హనుమకొండ జిల్లా గౌరవ అధ్యక్షులు రావుల రాణా ప్రతాప్ ముదిరాజ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్ ముదిరాజ్ లతో పాటు కమలాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు మౌటం సుభాష్ పెద్ద మనుషులు మౌటం జయశంకర్ పిట్టల రవి మాజీ అధ్యక్షులు మౌటం శ్రీనివాస్ మౌటం శ్రీనివాస్ మౌటం కుమారస్వామి మౌటం తిరుపతి మౌటం బిక్షపతి మౌటం చిరంజీవి మౌటం సాంబమూర్తి మౌటం సుధాకర్ మౌటం రాజు,చరణ్, సాంబమూర్తి, చేరాలు ,కుల సభ్యులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ తీర్పు ప్రజాసౌమ్య గెలుపు..



శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్...

హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్)సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పుని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ భారత్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బీఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యగం నేడు ఎంతోమంది జీవితాలలో వెలుగు నింపుతోందని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చేపడతామని తెలపడం చాలా సంతోషం అని వారికి శేరిలింగంపల్లి ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా వెంటనే దేశంలో మొట్టమొదట తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చేపడతామని వారు స్పష్టం చేయడం జరిగిందని, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ 30 ఏళ్ల తర్వాత అమలు కావడం చాలా సంతోషకరమని ఈ ఉద్యమంలో ఎంతోమంది ప్రాణ త్యాగం చేశారని, వారి త్యాగఫలమే ఈరోజు వచ్చిన వర్గీకరణ సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు అని అన్నారు. ఈ తీర్పు కాంగ్రెస్ పార్టీ విజయం, కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఉషామెహ్రా కమిషన్ యొక్క నివేధికా ఆధారంగానే ఏడుగురు జడ్జీలతో కూడిన ధర్మాసనం వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు, ఎస్.సి, ఎస్.టి సెల్ నాయకులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ, మందకృష్ణ మాదిగ చిత్రపటాని కి పాలాభిషేకం: ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎర్ర గణేష్




హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్) భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎర్ర గణేష్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టులో అనుకూలమైన తీర్పు వచ్చినందుకు పాలాభిషేకం నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా రాష్ట్ర నాయకులు ఉబ్బు బుచ్చయ్య, ఊదరి రంగయ్య, రాజకుమార్, రమణ గొని శంకర్, పోలోజు శ్రీధర్ బాబు, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, దాసోజు బిక్షమాచారి, ఆలే చిరంజీవి, ముత్యాల భూపాల్ రెడ్డి, కట్ట కృష్ణ, తూర్పున లక్ష్మణ్, పాలెం అశోక్, కానుగు కొండల్, శేఖర్ రెడ్డి, బత్తుల జనార్ధన్, అల్మాస్పేట గౌతమ్, చికూరి సాయిరాం, తోకల సాయి, వెంకట్ రెడ్డి, బత్తుల రాజశేఖర్, బాతరాజు శంకర్, గోశిక నరహరి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాకి మెడికల్ కాలేజీ కి భూమి కేట ఇస్తూ కాబినెట్ ఆమోదం

- మంత్రి తుమ్మల
- త్వరలో మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు ప్రారంభం %-% మంత్రి తుమ్మల



హైదరాబాద్, (అక్షరంన్యూస్)

నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఖమ్మంజిల్లాలో కొత్తగా నిర్మించతలపెట్టిన ప్రభుత్వ కళాశాల నిర్మాణమునకు గాను, రఘునాథపాలెంలో 35 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయింపుకు సహకరించిన గౌరవ మంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి కి ఖమ్మం జిల్లా ప్రజానికం తరపున కృతజతలు తెలియచేశారు. వైద్య కళాశాల నిర్మాణమును దానికి అనుబంధముగా ప్రభుత్వాసుపత్రి మరియు వైద్య విద్యార్థుల బోధనా, బోధనేతర సిబ్బందికి వసతి గృహాలు నిర్మించుటకు అధికారులు అనువైన స్థలం కోసం రకరకాల సర్వేల అనంతరం ప్రజల సౌకర్యార్థం మరియు విద్యార్థుల రవాణాకు కూడా అనువుగా ఉండే ప్రభుత్వ ఆధినంలోని రఘునాథపాలెం మండలంలో గల స్థలంను ఎంపికచేయగా, ఆ స్థల కేటాయింపు కోసం మంత్రివర్యులు చొరవ తీసుకొని, ప్రభుత్వ ఆమోదం లభించేటట్లు కృషి చేసారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన స్థలం పాత కలెక్టరేట్ ప్రాంతం, భవిష్యత్తు అవసరాల కోసం అనుగుణంగా లేదని మంత్రి దృష్టికి అధికారులు తీసుకురావడం విదితమే.గౌరవ మంత్రివర్యుల సూచనతో అధికారులు, యంత్రాంగం కళాశాల భవనాలకు, వసతి గృహాలకు తుదిరూపు ఇవ్వడం జరిగింది. అధునాతన సౌకర్యాలతో అన్ని భవన నిర్మాణాలు సత్వరమే చేపట్టి, వచ్చే విద్యాసంవత్సరము నాటికి అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు.

# ఇండ్ల స్థలాలకోసం కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన జర్నలిస్టులు



హైదరాబాద్, (అక్షరంన్యూస్)

జగిత్యాల పట్టణంలోని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం జగిత్యాల జర్నలిస్టులు చేపట్టిన ఆందోళన మరింత కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. ఆర్డీవో చౌరస్తాలోని జర్నలిస్టులు శాంతి యుతంగా మానవహారం నిర్వహించిన అనంతరం కలెక్టరేట్ దాకా ర్యాలీగా వెల్లి జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు.. సూర్యం, చీటి శ్రీనివాస్ రావు, రాజేందర్ రెడ్డి, గోపాలచారి, సంపూర్ణచారి, హన్మంత్ పటేల్, అంజయ్య, జగిత్యాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# క్రీడలను ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు : వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్

హైదరాబాద్, (అక్షరంన్యూస్)



తెలంగాణ రాష్ట్రంలో అన్ని రకాల క్రీడలను ప్రోత్సహిస్తూ, క్రీడాకారులకు సహకారం, ఉద్యోగ భద్రత కల్పించేలా దేశంలోనే అత్యుత్తమ స్పోర్ట్స్ పాలసీని తీసుకురాబోతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వెల్లడించారని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలియజేశారు. వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి అథ్లెటిక్ క్రీడలో ప్రతిభ చాటిన దీప్తి కి తగిన పారితోషకం అందించి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆమెని ఆదుకోవాలని ముఖ్యమంత్రి నీ కోరుతున్నాం అన్నారు.

క్రీడలు అంటే నాకు కూడా చాలా ఇష్టం నేను కూడా ఒక హాకీ ప్లేయర్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో రాణించిన గొప్ప పేరు తీసుకొచ్చిన ఘనత నాకుందనీ క్రీడల పట్ల నాకు చాలా మక్కువ ఉందన్నారు.గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశానని చెబుతుంది కానీ అది ఆచరణలోకి నోచుకోలేదనీ స్మశాన వాటిక గుట్టల పక్కన నిరుపయోగంగా ఉన్నాయి. వాటిపైన ప్రభుత్వం విచారించాలని కోరుతున్నా నన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జిల్లా ప్రతి జిల్లాకు ఒక అవుట్డోర్ ఇండోర్ స్టేడియాలు నిర్మిస్తే యువతి, యువకులకు మత్తు పదార్థాలకు బానిస కాకుండా క్రీడలు చాలా దోహద పడతాయి అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి బడ్జెట్ లో క్రీడల ప్రోత్సాహానికి రూ.321 కోట్లు కేటాయించినట్లు గుర్తుచేశారు. చదువులోనే కాదు, క్రీడల్లో రాణిస్తే కూడా ఉన్నత ఉద్యోగం వస్తుందని, కుటుంబ గౌరవం పెరుగుతుందనే నమ్మకం యువతలో కలిగిస్తామన్నారు.తెలంగాణ క్రీడారత్నాలైన బాక్సర్ నిఖత్ జరీన్ , క్రికెటర్ మొహ్మద్ సిరాజ్ కి గ్రూప్ 1 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం కల్పించే అంశంపై శాసనసభలో చర్చ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన అంశాలపై ముఖ్యమంత్రి వివరణ ఇచ్చారు.

నెట్ జీరో సిటీలో స్కిల్ యూనివర్సిటీ, హెల్త్ హబ్, ఎడ్యుకేషన్ హబ్ తోపాటు స్పోర్ట్స్ హబ్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ స్పోర్ట్స్ యాక్టివిటీలు పెరిగేలా క్రీడా ప్రాంగణాల నిర్మాణానికీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా క్రీడలు ఉపకరిస్తాయని ఈ సందర్భంగా సీఎం అన్నారు.స్పోర్ట్స్ పైన ఇంత మక్కువ చూపెడుతున్న మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామం



హైదరాబాద్, (అక్షరంన్యూస్)

జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం ఉదయం మైదానంలో మార్నింగ్ వాకర్లతో కలిసి ఉదయపు నడకలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాకార్లతో మాట్లాడుతూ, మెరుగైన ఆరోగ్యానికి ఉదయపు నడక చాలా కీలకమని అన్నారు. ప్రజలంతా ఆరోగ్యకర, నాణ్యమైన జీవన విధానానికి ఉదయపు నడక, వ్యాయామాన్ని ప్రతి ఒక్కరూ జీవితాల్లో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. మైదానాన్ని ప్రజలు, విద్యార్థులు, యువకులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మార్నింగ్ వాకర్లు కొన్ని సమస్యలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మైదానంలో వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ను వారు కోరారు. అనంతరం స్టేడియంలో గల సదుపాయాలను, వ్యాయామ పరికరాలను ఆయన పరిశీలించారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిర్వహణలో నిర్లక్ష్యం చెస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా కలెక్టర్



హైదరాబాద్, (అక్షరంన్యూస్)

ఆగస్టు 5 నుండి న 9వ తేదీ వరకు కొనసాగనున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు.

శుక్రవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో స్వచ్ఛ దనం-పచ్చదనం కార్యక్రమంలో చేపట్టవలసిన కార్యక్రమాలపై మండల ప్రత్యేకాధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 5 నుండి 9వ తేదీ వరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్వచ్ఛ దనం-పచ్చదనం కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. రోజువారిగా ప్రణాళికలను రూపొందించుకొని వివిధ కార్యకలాపాలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో స్వచ్ఛత, పరిశుభ్రత, మొక్కల పెంపకం, ప్లాస్టిక్ నిషేధం వంటి విషయాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం తొలి రోజు గ్రామీణ స్థాయిలో గ్రామ కమిటీలు, పట్టణ స్థాయిలో వార్డు కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళా స్వయం సంఘాల సభ్యులు, యువకులను సభ్యులుగా చేసి, విస్తృతంగా సమావేశాలు ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కలిగేలా ర్యాలీలు నిర్వహించాలన్నారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాల్లో విరివిగా మొక్కలు నాటాలన్నారు. యువత, విద్యార్థులు, మహిళా సంఘాలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లను వాలిటంర్లుగా నియమించి శ్రమదాన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ వలన కలిగే అనర్ధాలను తెలియజేసే విధంగా గోడలకు పెయింటింగ్స్ వేయించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలలో పారిశుద్ధ్యం నిర్వహించడం, నీటి శుభ్రత వంటి విషయాలపై రోజువారి కార్యచరణలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మరుగుదొడ్లు లేని ఇండ్లను గుర్తించి నిర్మాణానికి 15-20 రోజుల్లో అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. స్వచ్ఛ ధనం -పచ్చదనం కార్యక్రమంలో భాగంగా విస్తృతస్థాయిలో మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నిరంతరం పారిశుద్ధ్య పనులను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలోప్రజలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా గుంతలను పూడ్చాలని, వర్షాలు కురుస్తున్నందున నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ ను వేయాలన్నారు. దోమల నివారణ రసాయనాలను పిచికారీ చేయాలని తెలిపారు. దోమలను పెరగకుండా నియంత్రించి, కాలానుగున వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛ దనం-పచ్చదనం కార్యక్రమం పై విద్యార్థులకు ప్రజలకు అవగాహన పెంచేలా విద్యార్థులచే ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించాలన్నారు. ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలచే కాలానుగుణ వ్యాధుల నియంత్రణ, నివారణ చర్యలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి వారిని ఖాళీ చేయించాలన్నారు. వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందున, వాటికి నియంత్రణ శస్త్ర చికిత్సలు చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, డీఆర్డీవో విజయలక్ష్మి, జెడ్పి సీఈవో గోవింద్, డీపీవో శ్రీనివాస్, చీఫ్ ప్లానింగ్ అధికారి బాబు రావ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మండల ప్రత్యేకాధికారులు, మునిసిపల్ శాఖ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ ఉప కులాల వర్గీకరణ పై బీసీ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు, సుంకెటపో శెట్టి హర్షం



హైదరాబాద్, (అక్షరంన్యూస్)

సుంకెటపో శెట్టి బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్

ఎస్సీ ఎస్టీ ఉప కులాల వర్గీకరణ పై బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్, సుంకెటపో శెట్టి హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా, ఆయన మాట్లాడుతూ గత 30. సంవత్సర నుండి మాదిగ దండోరా వ్యవస్థాపకులు, మంద కృష్ణ మాదిగ నాయకత్వం లో పోరాట పటిమ తొ వర్గీకరణ సాధించు కోవడం జరిగినది . ఈ ఉద్యమం అణగారిన వర్గాలకు ఆదర్శం గా నిలిచింది.కానీ, ఎలాంటి ఉద్యమాలు చేయకుండ, అగ్రకులాల వారికి జనాభా కంటె ఎక్కువ గా పది శాతం ఈ డబ్ల్యూ ఎస్ పేర రీజర్వేషన్ లు అమలు చేయడము ఎంత వరకు సమంజసం. అదే బీసీ లకు జనాభా ప్రాతి పాధికన 50. శాతం రిజర్వేషన్లు అమలు కై బీహార్ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేస్తే అక్కడి సుప్రీం కోర్టులో కొందరు అగ్రకుల అహంకారులు అడ్డుకోవడం, ఎంతవరకు న్యాయం, ఈ విషయము పై అధికారం లో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై రాజీ లేని పోరాటం చేసి బీసీ ల న్యాయపరమైన, మనమెంతొ మకంత వాటా కోసం బీసీ యంబిసి లు సకల సామజిక రంగాల్లో మనకు రావాల్సిన వాటా కోసం తీవ్ర తర మైన పోరాటానికి ఉద్యమ ప్రణాళిక ను రూపొందించాలని, ఆదే విదంగా రానున్న స్థానిక ఎన్నికలలో 42. శాతం రిజర్వేషన్ల కోసం పోరాడుతూనే, మనకు అనుకూలంగా ఉండే పార్టీలా మద్దతు కుడా గట్టుకొని, మనతో కలిసి రాని పార్టీలను ఓడించి మన బీసీ ల సత్తా ఏమిటో సుయించాలని, ఆయన అన్నారు. రాజ్యాధికారానికి, దూరంగా ఉన్న బీసీ ఉప కులాలైన రజక, నాయి బ్రాహ్మణ, గంగా పుత్ర, మెదరి, ఒడ్డేర, ఇతర సేవా కులా లు, కుల వృత్తి దారుల కోసం, బీసీ ఉప కుల లా కోసం, ప్రత్యేక రిజర్వేషన్లను అమలుజరపాలని డిమాండు చేస్తూ, బీసీ ఉప కులాలైన మనమంతా ఏకమై స్తానిక ఎన్నికల్లో పోటీచేయాలనిఆయన, కోరారు.

# ఆస్తి తగాదాలే అంగన్వాడీ టీచర్ పై పెట్రోల్ దాడికి కారణం

**-సిఐ మధు**



హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్)

మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో అంగన్వాడీ ఉపాధ్యాయుల పై జరిగిన దాడి ఆస్తి తగాదాలే కారణమని సిఐ మధు తెలిపారు. శుక్రవారం స్థానిక గ్రామీణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్రం ప్రకాష్ రావు కుటుంబానికి గతంలో నుంచి ఆస్తి తగాదాలు ఉన్నాయని చిన్న కుమారుడిని పొలం ఇవ్వకపోవడంతో ఆయన కొడుకు గుర్రం సాయికుమార్ తాతని తనకు పొలం ఇవ్వాలని అనేక సందర్భాల్లో అడిగిన ఇవ్వకపోవడంతో దానికి కారణం పెద్దమ్మ పెదనాన్న అని ఆలోచించి వారిపై దాడి చేయడం కోసం తెచ్చుకున్న పెట్రోల్ తో పెద్దమ్మ దాడి చేశాడని తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్ చేసి కోర్టులో హాజరపరిచామని తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో గ్రామీణ ఎస్సై లక్ష్మీ భార్గవి ఉన్నారు

# టైం స్కేల్ వర్కర్ సెంట్రల్ యూనియన్ రెండో రోజు సమ్మె



హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్)

మధిర ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయవిశ్వవిద్యాలయం పరిశోధన టైం స్కేల్ వర్కర్ సెంట్రల్ యూనియన్ వారు విశ్వవిద్యాలయం ముందు టెంట్ వేసి రెండో రోజు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం నరసింహారావు మాట్లాడుతూ గత 34-40 సంవత్సరాల నుండి మన ఫామ్ నందు పని చేస్తున్నాం టైం స్కేల్ వర్కర్ మేము మేము ఎంతో కష్టపడి పనిచేసి యూనివర్సిటీ రూల్ ప్రకారం గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు ఇక్కడ కానీ ఉన్న ఉద్యోగులను తాత్కాలికంగా టైం స్కేల్ వర్కర్ తో పని చేయించుకున్నారు. ప్రస్తుత అధికారులు వీరిని తొలగించి కాంట్రాక్టు ఉద్యోగుల పేరుతో కొత్తవారిని నియమించుకున్నారు. మాకు రావలసిన హక్కులను అవకాశాలను దూరం చేసి నందుకు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వాళ్లను తొలగించి మాకు న్యాయం చేయాలని 17- 2021న లెటర్ ఇచ్చాము. దానికి సమాధానం లేదు తరవాత 1-02- 2023న లెటర్ కు సమాధానం లేదు మరియు 11-03-2024 న వరంగల్ జోనల్ ఏ డి ఆర్ ను మరియు హెడ్ ఆఫీసర్ ను హైదరాబాదులో రిజిస్టర్ కు లెటర్ ద్వారా తెలియపరిచాము. వారు కూడా మాకు న్యాయం చేయలేదు. తర్వాత 18-07-2024 మరియు26-07-2024 సరైన సమాధానం లేదు, ప్రస్తుతం ఉన్న అధికారులు మేము దళిత వర్గానికి చెందినవారుమని 25 మంది టైం స్కేల్ వర్కర్లను అణిచివేయాలని ప్రయత్నిస్తున్నారని, ఇక్కడ పనిచేసిన వారిలో 23 మంది చదువు లేనివారు కావడం వలన వీరిని మోసం చేస్తున్నారు. పలు డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. యానావత్ అధ్యక్షతన జరిగినఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పి. వైస్ ప్రెసిడెంట్ సెక్రటరీ ఆర్గనైజర్లు, సిఐటియు టౌన్ కార్యదర్శి పడకండి మురళి, రామ నరసయ్య,సీఐటీయూ మండల కార్యదర్శి వడ్రానపు మధు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం టౌన్ నాయకులు పల్లి కంటే విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద -పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

హైదరాబాద్, ఆగస్2(అక్షరంన్యూస్)



స్వచ్ఛధనం -పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వా కడేఅధికారులకు తెలిపారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లోబల్దియా ఉన్నతాధికారులు సిబ్బందితో స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు .ఈ కార్యక్రమాన్ని ఐదు రోజులపాటు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.

## డెంగ్యూ మలేరియా విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 02 అక్షరం న్యూస్ :** ప్రజలు డెంగ్యూ మలేరియా విష జ్వరాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని 13వ వార్డులో కమిషనర్ ఆకుల వెంకటేష్ పర్యటించడం జరిగింది పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఇనుప డబ్బలో ఉన్న నీటిని తొలిగించి వారికి దోమలు వల్ల వచ్చే జ్వరాలు ఇతర వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గత కొద్దిరోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా నీరు నిలువ ఉన్నచోట లార్వ ఏర్పడి దోమలు తయారు అవుతాయని ఆదోమలు కుట్టినట్లయితే మలేరియా డెంగ్యూ ఇతరత్రా విష జ్వరాల భారినపడతామని ఇంట్లోని డబ్బాలు టైర్లల్లో చెట్ల కుండిల్లలో వర్షపు నీరు నిల్వలేకుండ చూడాలని ప్రజలకు వివరించారు కౌన్సిల్ సభ్యుల సహకారంతో ప్రతి రోజు మరియు ప్రతి శుక్రవారం రోజున మున్సిపల్ వార్డు ఆఫీసర్లు మరియు మెప్మా ఆర్పీలు ఆశ వర్కర్ల తో డ్రై డే ఫ్రై డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు అలాగే 13వ వార్డులోని అంగన్వాడి కేంద్రాన్ని పరిసర ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న కౌన్సిల్ సభ్యులకు అలాగే ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా మిత్రులకు సిటికేబుల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ పాగల సోనీ శ్రీకాంత్ 14వ వార్డు కౌన్సిలర్ షాహిదా సాబీర్ ఖాన్ వార్డ్ ఆఫీసర్ అజయ్ మెప్మా ఆర్పీ భాగ్యలక్ష్మీ, అంగన్ వాడి టీచర్ శారద మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యాధికారి పై హత్యయత్నం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఆగస్టు 2 అక్షరం న్యూస్ :**మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గత ఐదు సంవత్సరాల నుండి మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వృత్తి నే దైవంగా భావించి అందరి మన్నలను పొందుతూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరిని కలుపుకుంటూ మంచి వైద్యాన్ని అందించే ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి అయినటువంటి భూషణ వేణ మహేందర్ పై గత కొన్ని రోజుల క్రితం తన విధులు ముగించుకొని తన స్వగృహం అయినా పెద్దపల్లి జిల్లాలోని నిట్టూరు గ్రామం వెళ్తున్న క్రమంలో బూరుగుపల్లి వద్ద సుమారుగా పదిమంది దుండగులు, కారులో వచ్చి అడ్డగించి ఇన్పరాళ్లతో విచక్షణారహితంగా కొట్టి హత్యాయత్నం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని శ్రీరాంపూర్ గ్రామంలోని ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరాంపూర్ ప్రధాన రహదారి పై బైఠాయించి మహేందర్ మంచితనాన్ని ఓర్వలేకనే కక్షగట్టి తనపై దాడి చేశారని నినాదాలు చేస్తూ వారిని శిక్షించేంతవరకు ధర్నాను విరమించేది లేదు అంటూ సుమారు గంటపాటు ధర్నా చేయగా సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు వారికి నచ్చజెప్పి ధర్నాను విరమింపచేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధితో పాటు ఆయా గ్రామాల ప్రజలుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా డాక్టర్ రాపెల్లి శ్రీధర్ నియామకం

**- నియమక పత్రాన్ని అందించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ**



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, ఆగస్ట్ - 02 (అక్షరం న్యూస్):**జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా వేములవాడ పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ రాపెల్లి శ్రీధర్ ను జిల్లా అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ సందర్భంగా రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత బాధ్యత ఉంచి నా నియామకానికి సహకరించిన పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణకి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, జిల్లా నాయకులు సురువు శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ మార్తా సత్తయ్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోలా కృష్ణ మూర్తి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్ పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయుల సభ




**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఆగస్టు2(అక్షరం న్యూస్):** ఉమ్మడి మండలాలలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం తలపెట్టిన పదోన్నతి పొందిన ఉపాధ్యాయుల సభ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నేడు 02/08/2024 జరుగు సభకు కొత్తగూడ %డ% గంగారం మండలాలకు చెందిన ఉపాధ్యాయుల ప్రయాణం సౌకర్యంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ , గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ప్రత్యేక చొరవ చూపి బస్సు ఏర్పాటు చేశారు పదోన్నతి పొందిన ఉపాధ్యాయుల సభకు వెళ్తున్న కొత్తగూడ , గంగారం మండలాలకు చెందిన ఉపాధ్యాయులు బస్సు సౌకర్యం కల్పించిన మంత్రి సీతక్కకు కొత్తగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు వారికి ప్రత్యేకంగా ఉపాధ్యాయులు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు

# త్వరలో మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు ప్రారంభం..






**- ఖమ్మం జిల్లాకి మెడికల్ కాలేజీకి భూమి కేట ఇస్తూ కాబినెట్ ఆమోదం: మంత్రి తుమ్మల**

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 2 (అక్షరంన్యూస్):** నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఖమ్మంజిల్లాలో కొత్తగా నిర్మించతలపెట్టిన ప్రభుత్వ కళాశాల నిర్మాణమునకు గాను, రఘునాథపాలెంలో 35 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయింపుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఖమ్మం జిల్లా ప్రజానికం తరపున కృతజతలు తెలియచేశారు. వైద్య కళాశాల నిర్మాణమును దానికి అనుబంధముగా ప్రభుత్వాసుపత్రి మరియు వైద్య విద్యార్థుల బోధనా, బోధనేతర సిబ్బందికి వసతి గృహాలు నిర్మించుటకు అధికారులు అనువైన స్థలం కోసం రకరకాల సర్వేల అనంతరం ప్రజల సౌకర్యార్థం మరియు విద్యార్థుల రవాణాకు కూడా అనువుగా ఉండే ప్రభుత్వ ఆధీనంలోని రఘునాథపాలెం మండ లంలో గల స్థలంను ఎంపికచేయగా, ఆ స్థల కేటాయింపు కోసం మంత్రి వర్యులు చొరవ తీసుకొని, ప్రభుత్వ ఆమోదం లభించేటట్లు కృషి చేసారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన స్థలం పాత కలెక్టరేట్ ప్రాంతం, భవిష్యత్తు అవసరాల కోసం అనుగుణంగా లేదని మంత్రి దృష్టికి అధికారులు తీసుకురావడం విదితమే. మంత్రి సూచనతో అధికారులు, యంత్రాంగం కళాశాల భవనాలకు, వసతి గృహాలకు తుదిరూపు ఇవ్వడం జరిగింది. అధునాతన సౌకర్యాలతో అన్ని భవన నిర్మాణాలు సత్వరమే చేపట్టి, వచ్చే విద్యాసంవత్సరము నాటికి అందు బాటులోకి తీసుకురావాల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించారు.

# ఎస్సీ వర్గీకరణ తీర్పుతో అణగారిన వర్గాలకు సమన్యాయం





**- బిజెపి రామగుండం ఇంచార్జీ లికందుల సంధ్యారాణి**




**జ్యోతి నగర్ ఆగస్టు 2 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పుతో అణగారిన వర్గాలకు పండుగరోజు అన్నారు బిజెపి నాయకులు కందుల సంధ్యారాణి. సుప్రీంకోర్టు తీర్పును హర్శిస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శుక్రవారం ఘనంగా సంబరాలు నిర్వహించి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ,ఎమ్మార్పిఎస్ నాయకులు మంద క్రిష్ణమాదిగ పోటోలకి పాలాభిషేకం చేసారు. ఈ సంధర్భంగా బిజెపి నాయకులు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.ఎస్సీ ల ఏబిసిడిల వర్గీకరణలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షించదగ్గ విషయమని అన్నారు...ఆనాడు విశ్వరూపమహాసభలో నరేంద్ర మోడీ గారు ఇచ్చిన హామీని నెరవేర్చుకోవడం లోపల భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం పెద్దలు నరేంద్ర మోడీ గారు రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి గారు ఎస్సీ వర్గీకరణ విషయంలో వారు అందించిన తోడ్పాటు హర్షించదగ్గ విషయం అన్నారు.

ఈ సందర్భగా రామగుండం భారతీయ జనతా పార్టీ తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. దశాబ్దాల కాలం నుండి ఈ పోరాటాన్ని ముందుండి నడిపించినటువంటి గౌరవ మందకృష్ణ మాదిగ గారికి మరియు ఈ పోరాటంలో ముందుండి వారి జీవితాలను త్యాగం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. గత మూడు దశాబ్దాలుగా అనేకమంది త్యాగాలు, పోరాటాలు చేసి వారి ప్రతిమను చూపి, గ్రామ గ్రామానికి మాదిగ దండోరా పేరుతో అనేక ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. అంబేద్కర్ ప్రవేశపెట్టినటువంటి రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలని చేసిన పోరాటానికి ఒక గొప్ప ప్రతిఫలాన్ని మోడీ సర్కార్ అందించిందన్నారు. దశాబ్దాల పోరాటానికి తుది రూపం ఇస్తూ .... తెలంగాణ గడ్డపైన దేశ ప్రధాని హోదాలో వాగ్దానం చేసి ఈ గడ్డపై నుండి నేరుగా ఢిల్లీకి వెళ్లిన వెంటనే, హై లెవెల్ కమిటీ వేయడం జరిగిందన్నారు. భారత ప్రభుత్వం తరపున సమర్థవంతమైన వాదనలు సుప్రీంకోర్టులో వినిపించి.... ప్రతిరోజు కేసు పూర్వపరాలను పరిశీలించేలాగా ప్రధాన మంత్రి కార్యాలయంలో ప్రత్యేకమైనటువంటి కమిటీని వేసుకొని, ఒకే కమ్యూనిటీలోని ఉప కులాలకు అన్యాయం జరుగుతున్నటువంటి తీరును ఇక జరగనివ్వకుండా ఉండే విధంగా ఆ వర్గానికి సముచితమైన న్యాయం లభించేలా కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్ చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడూరి రమేష్, బాణాల స్వామి, గోపగాని నవీన్ గౌడ్, గుండబోయిన భూమన్న, మిట్టపల్లి సతీష్ మరియు బిజెపి నాయకులు సులువ లక్ష్మీనారాయణ,కోమల మహేష్,మచ్చ విశ్వాస్ ,పిడుగు కృష్ణ, బియ్యాల మహేష్, పెండెం సత్యనారాయణ, రాకేష్,కొమ్మస్వామి, అందే రాజ్ కుమార్, భాస్కర్,సిలువేరు ఆంజి ,రాజు, శ్రీనివాస్, నరేందర్, అపర్ణ, సంపూర్ణ,పద్మ, జక్కుల ప్రవీణ్, బుంగ మహేష్, ఆకాష్ గౌడ్, రవీందర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ పాలనలో స్పోర్ట్స్ రంగం కంప్లీట్‌గా కోమాలోకి..

**- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**జ్యోతి నగర్ ఆగస్టు 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** గతంలో తను స్పోర్ట్స్ చైర్మన్గా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో హైదరాబాదును స్పోర్ట్స్ హబ్ గా చేశామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ అన్నారు ఈ విషయం అప్పటి యూత్ మినిస్టర్ గా ఉన్న ఎమ్మెల్యే హరీష్ రావు కి తెలుసన్నారు. అప్పుడు 36 అకాడమీలు నడిపించామని 38 ఇంటర్నేషనల్ ఈవెంట్స్ 1000 నేషనల్ ఈవెంట్స్ చేశామని తెలిపారు. శుక్రవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గాల స్థాయిలో స్టేడియం తో పాటు ప్రతి స్కూల్లో క్రీడా ప్రాంగణం ఉంటే విద్యార్థి దశ నుండి విద్యార్థులు క్రీడల్లో రాణిస్తారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారిని కోరుతా ఉన్నానని అన్నారు. గతంలో సానియా మీర్జా సైనా నెహ్వాల్ జేజే శోభ సద్గీత జ్వాలా లాంటి వాళ్ళను అనేకమంది క్రీడాకారులను తీసుకొచ్చాం అర్జున్ అవార్డులు పద్మశ్రీ అవార్డులు తీసుకొచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది ఆ రోజులను గుర్తు చేస్తూ గర్వంగా ఫీల్ అవుతున్నాం. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రోత్సాహంతో సెంట్రల్ మినిస్టర్ సునీల్ దత్ సహకారంతో అనేక కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏషియన్ గేమ్స్ నడిచిన తర్వాత కొన్ని రోజులు కుంటుపడ్డాయి తర్వాత ఇవన్నీ ఇంటర్నేషనల్ గేమ్స్ తో పాటు పారా మిలిటరీ కూడా నిర్వహించడం జరిగింది దాంట్లో అకామిడేషన్ కు 5 స్టార్ లెవెల్ కట్టాలనుకున్నాం కట్టిన తర్వాత దురదృష్టం. కరోనా రావడంతో కరోనా సమయంలో వాడుకున్నారు ఇప్పుడు అకామిడేషన్ కోసం వాడుకునే ప్రయత్నం చేయాలని కోరుతా ఉన్నాను. ఇప్పుడు మన గౌరవ సీఎం దాంతోపాటు అనేక స్టేడియంలో కడతామని అంటా ఉన్నారు. గ్రామాల్లో స్పోర్ట్స్ టాలెంట్ ఉన్న వాళ్లను గుర్తించి వారికి కావాల్సిన మెటీరియల్ స్పోర్ట్స్ షూస్ అందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి కోరుతా ఉన్నాను. శామీర్పేట హకీంపేటలో 250 ఎకరాల అకాడమీ స్థలం ఉంది. అక్కడ 11 స్టాండర్డ్ చదివిన తర్వాత అంతర్జాతీయ క్రీడాకారులుగా తయారవుతున్నారు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. ఇంటర్మీడియట్ కంప్లీట్ అయ్యాక వారి ఆర్థిక పరిస్థితి బాలేక న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోక కోచింగ్ లేక క్రీడాకారుడు అక్కడితో ఆగిపోతూ ఉన్నాడు కాబట్టి అక్కడే గనుక స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి అక్కడ ఉన్నత స్థాయితోపాటు పూర్తిస్థాయిలో వారికి మంచి ట్రైనింగ్లు ఇప్పిస్తే ఖచ్చితంగా ఒలింపిక్ స్థాయిలో మంచి పథకాలు సాధిస్తామని తెలియజేస్తూ ఉన్నాం. ఈ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించి ఒలంపిక్ సాయికి తీసుకెళ్తుందని పూర్తి విశ్వాసం ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో స్పోర్ట్స్ లో హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయిలో హబ్ ఉంటుంది. రాబోయే 2032 సంవత్సరానికి ఒలంపిక్స్ ఇండియాకు వస్తుంది ప్రధానమంత్రి మోడీ అప్పటివరకు ఉండరు ఉంటే ఆయన అహ్మదాబాద్ కుల్ లితీసుకెళ్లాలనుకుంటున్నారు. మహారాష్ట్ కో వేరే ఇంకో కాడికో పోనివ్వకుండా ఇప్పటినుండే ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేస్తూ తెలంగాణ హైదరాబాదులో నిర్వహించే కార్యక్రమాలకు సన్నద్ధం కావాలని సందర్భంగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవం

**-కొలిమికుంట లోని రెండవ అంగన్వాడీ**
**-కేంద్రం లో జరిగిన కార్యక్రమం**

**చొప్పదండి/ కరీంనగర్ ఆగస్టు 02 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి మండలం కొలిమికుంట లోని రెండవ అంగన్వాడీ కేంద్రం లో తల్లి పాల వారోత్సవాలు, శుక్రవారం -సభ కార్యక్రమం నిర్వహించారు. తల్లి పాల వారోత్సవాల లో భాగంగా శిశువు లకి తల్లి పాలే శ్రేయస్కరము అని, అలాగే తల్లి పలు శిశువు లకి ఆరోగ్యకరం అని పిల్లల తల్లిదండ్రులకు తెలిపారు. ఈయొక్క శుక్రవారం - సభ కార్యక్రమం లో 6 నెలల నుంచి మూడు సంవత్సరాల వరకు వున్న పిల్లలకి లకి తల్లి పాల గూర్చి గర్భిణీ లకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సెక్రటరీ లీలా దేవి,అంగన్వాడీ సూపర్ వైజర్ శశి కిరణ్మయి, డీఎమ్.ఈడబ్ల్యూ శైలజ,ఎఎన్ఎమ్ సుమలత,అంగన్వాడీ టీచర్ లావణ్య, ఆయా స్వప్న, ఐకేపీ సీఏ టీ. మంగ, మల్యాల సునీత, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీ లు పాల్గొన్నారు. అనంతరం గర్భిణీ లకు బాల అమృతం గుడ్లు పంపిణీ చేశారు.



## గల్ఫ్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**- సిఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించిన గల్ఫ్ నేతలు**



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, ఆగస్ట్ - 02 (అక్షరం న్యూస్):** గల్ఫ్ తదితర దేశాలలోని వలస కార్మికుల సంక్షేమం కోసం'గల్ఫ్ బోర్డు'ఏర్పాటు చేసి తమ సమస్యలు పరిష్కరించాలని గల్ఫ్ సంఘాల ప్రతినిధులు శుక్రవారం సిఎం రేవంత్ రెడ్డికి విన్నవించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ లోని అసెంబ్లీ భవన్ ఆవరణలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గల్ఫ్ లో చనిపోయిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపుకు స్పష్టమైన జీవో జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా ఎన్నారై పాలసీ ప్రవేశపెట్టాలని,రూ.500 కోట్లతో నిధులు విడుదల చేయాలని తెలిపారు.గల్ఫ్ కార్మికులను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రజా పాలన లో గల్ఫ్ కార్మికులకు న్యాయం జరిగేలా మంచి పాలసిని ఏర్పాటు చేయాలని కోరారు.దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.త్వరలోనే గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి అన్ని విధివిధానాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు.గల్ఫ్ సమస్యలను సీఎం తో వివరించడానికి సమావేశం ఏర్పాటు చేసిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ డా. బిఎం వినోద్ కుమార్,గల్ఫ్ సంఘాల ప్రతినిధులు దొనికెని కృష్ణ,మంద భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీలో 5 వార్డులో డ్రైడే



**ఖమ్మం/ వైరా ఆగస్టు 2 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో శుక్రవారం డ్రైడే నిర్వహించారు సందర్భంగా కౌన్సిలర్ మాది నేని సునీత మాట్లాడుతూ ప్రతి మంగళవారం శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించి వారంలో రెండు రోజులు మన ఇంటి పరిసరప్రాంతాల్ని మనమే శుభ పరుచుకొని వ్యాధులు బారిన పడకుండా ఉండాలని సూచించారు కార్యక్రమంలో ఆర్.పి నాగమణి వార్డ్ ఆఫీసర్ నరసింహారావు ఆశా వర్కర్ రేణుక శ్రీలత మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## వెదురుగట్ట అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు

**-తల్లి పాల ఆవశ్యకత గుర్చి**
**-పిల్లల తల్లులకి, గర్భిణీ లకు వివరణ**



**చొప్పదండి/ కరీంనగర్ఆగస్టు 02 (అక్షరం న్యూస్ ):** తల్లి పాల వారోత్సవాలు వెదురుగట్ట లోని 3వ అంగన్వాడీ సెంటర్ లో నిర్వహించారు. శిశువు లకి తల్లి పాలే శ్రేయస్కరము అని, అలాగే తల్లి పాలు శిశువు లకి ఆరోగ్యకరం అని గర్భిణీ లకు, అలాగే ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ శ్రీవర్షిణి పాల్గొని గర్భిణీ స్త్రీ లకి, ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లల తల్లులకు పిల్లల ఆరోగ్యం గూర్చి, సీజనల్ జ్వరాల గూర్చి, పిల్లల సంరక్షణ గూర్చి తెలియచేసారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ శ్రీవర్షిణి, అంగన్వాడీ టీచర్ జీ. రమ, ఆశా వర్కర్ స్వరూప,అంగన్వాడీ ఆయా జ్యోతి, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీ లు వున్నారు.

## ఆర్నకొండ 3వ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ ప్రోగ్రాం



**చొప్పదండి/ కరీంనగర్, ఆగస్టు 02(అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండిమండలం ఆర్నకొండ మూడవ అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం రోజున శుక్రవారం సభ కార్యక్రమం ని నిర్వహించారు. ప్రతి నెల పిల్లల బరువులను అంగన్వాడీ కేంద్రం లోనే తీపించుకోవాలని తల్లులకి చెప్పారు. ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లి దండ్రులకు పిల్లల యొక్క బరువు, ఎత్తు గురించి తెలిపినారు.గర్భిణీ స్రీలను, బాలింతలను అంగన్వాడీ కేంద్రం లోనే తిని వెళ్లాలని వారికీ చెప్పారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సెక్రటరీ, ఆశా కార్యకర్త, అంగన్వాడీ టీచర్ లక్ష్మి పిల్లల తల్లులు వున్నారు.

# ఆపరేషన్ ముస్కాన్-10వ విడతలో 22 మంది బాలకార్మికులకు విముక్తి

**- బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది**
**-ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేయండి**
**-ఎస్పీ రోహిత్ రాజు**




**భద్రాద్రి జిల్లా/ఆగష్టు 01/అక్షరం న్యూస్ :** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-10 విడుతలో జిల్లా వ్యాప్తంగా 22 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా జులై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందన్నారు . ఇందులో 22 మంది బాలకార్మికులను గుర్తించదమైనదని తెలిపారు. ఇందులో 20 మంది మగ పిల్లలు, ఇద్దరు బాలికలు ఉన్నారని తెలిపారు. వీరిలో 20 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని, ఇద్దరిని బాలుర సంరక్షణా కేంద్రానికి తరలించడమైనదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 20 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్-%౩% లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ గారు అభినందించారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు





**- వైద్య ఆరోగ్యశాఖ సెక్రటరీ క్రిస్టియానా జడ్ చోంగ్తూ.**
**- హాజరైన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 02 (అక్షరం న్యూస్):** సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ సెక్రటరీ క్రిస్టియానా జడ్ చోంగ్తూ ఆదేశించారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు, వాటి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, డీఎంహెచ్ఓలు, మున్సిపల్ కమిషనర్లు, వైద్యారోగ్య శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆయా జిల్లాల్లో చికెన్ గున్యా, మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధుల వ్యాప్తి పై అడిగి తెలుసుకున్నారు. ఎన్ని కేసులు నమోదవుతున్నాయి? నియంత్రణకు ఏమి చర్యలు తీసుకుంటున్నారో వివరాలు తెలుసుకున్నారు. అన్ని పట్టణాలు, గ్రామాల్లో సీజనల్ వ్యాధుల నివారణకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. వ్యాధులు, పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పై అందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఇక్కడ డీఎంహెచ్ఓ వసంతరావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ రాజగోపాల్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్స్ అందచేత






**ఖమ్మం/వైరా ఆగస్టు 2 (అక్షరంన్యూస్):** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరాలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలనందు ఒకటి నుంచి 5వ తరగతి చదువుతున్న స్కూల్ పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ బుక్స్ మెటీరియల్ అందించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలోపిల్లలకు అందించారు.అనంతరం మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో స్కూల్ నందు కావలసిన మెటీరియల్ అందించామనితెలిపారు.
జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావ్ మాట్లాడుతూ వైరాలోని అన్ని ప్రాథమిక పాఠశాల నందు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలు మైక్ సెట్ లను కూడా అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అబ్బూరి రమేష్ సభ్యులు కొల్లా రాంబాబు చింతోజు నాగేశ్వరరావు తాటికొండ రాము కట్ల సురేష్ వై బుచ్చి రామారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ప్రభాకర్ రావు కే కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీల సమగ్రాభివృద్ధికే వర్గీకరణ తీర్పు

**- కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు.**
**- వర్గీకరణ ఉద్యమనేత మందకృష్ణ మాదిగ అన్నకు, సుప్రీం తీర్పును వెంటనే స్వాగతించిన**
**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు..**
**- తెలంగాణలో మాదిగలకు దామాషా ప్రకారం 11.2శాతం రిజర్వేషన్లను అమలుచేయాలి...**

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 2 (అక్షరంన్యూస్):** ఎస్సీ లోని 59 కులాల సమగ్రాభివృద్ధికే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు ఇచ్చిందని, ఇది ఇది చారిత్రాత్మకమైనదని కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్లో శుక్రవారం మాదిగ రిజర్వేషన్ ఉద్యమ నేతలతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కోటా రాంబాబు మాట్లాడుతూ... 1994, జూలై 7న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో ప్రారంభించిన ఎస్సీ వర్గీకరణ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ నాటి నుండి నేటి వరకు సపోర్ట్ చేస్తూనే ఉందన్నారు. మాదిగల 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటంలో సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమైనదన్నారు. తెలంగాణలో జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 11.2 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ కొరకు పోరాడిన మాదిగ అమర వీరులకు, మాదిగలకు, మద్దతు పలికిన కేంద్ర ప్రభుత్వానికి, తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతిస్తూ విడుదలయ్యే ఉద్యోగ నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణను అమలు చేసి తీరుతామని ప్రకటించినందుకు వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మాదిగ హక్కుల దండోరా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొర్రిపల్లి శ్రీనివాస్ మాదిగ, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, టీఎస్ ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు ఎల్ వెంకటేశ్వరరావు నాయకులు, ముత్తయ్య, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




## గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్గా శ్రీనివాసశర్మ..



**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 2 (అక్షరంన్యూస్):** ఖమ్మం సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ కుర్మేటి శ్రీనివాసశర్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. వీరు వికారాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహించారు. పదోన్నతి పొంది బదిలీలో భాగంగా ఖమ్మం గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టారు. డాక్టర్ శ్రీనివాస్ శర్మ హైదరాబాద్, రంగారెడ్డి ఈస్ట్ జోన్ రీజియన్ పరిధిలో ఏఆర్సీవో గా విధులు నిర్వహించి బెస్ట్ ఏఆర్సీవో గా అవార్డు పొందారు. వీరు గతంలో జర్నలిస్ట్ గా ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ దినపత్రికలలో పనిచేశారు. తెలంగాణ రాకముందు 2011 నుండి 2014 వరకు అప్పటి డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ దగ్గర లయేజన్ ఆఫీసర్ గా పనిచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... విద్యార్థినులను ఉన్నత స్థితిలో నిలిపేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా కళాశాలలో పరిశుభ్రమైన వాతావరణం, విద్యార్థినులకు మెను ప్రకారం పరిశుభ్రమైన, నాణ్యమైన మంచి భోజనం, విద్యార్థినుల ఆరోగ్యం, విద్యపై దృష్టి సారిస్తామన్నారు. విద్యార్థినులు డిగ్రీ పూర్తి చేసుకొని ఉన్నత చదువుల వైపన్నా, ఉద్యోగ రీత్యా అయినా స్థిర పడే విధంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఎన్నికల బరిలో బొల్లంపల్లి రాజు



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 02(అక్షరం న్యూస్):** యూత్ కాంగ్రెస్ ఎన్నికల బరిలో మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు బొల్లంపల్లి రాజు బరిలో నిలిచి పోటీ చేస్తున్నారు. ఈనెల 5 నుండి సెప్టెంబర్ 5 వరకు ఆన్లైన్ పద్ధతిలో ఎన్నికలు జరగనున్నాయి. హుస్నాబాద్ నియోజవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా బొల్లంపల్లి రాజు పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో అత్యంత ప్రాధాన్యత గల యువజన కాంగ్రెస్ విభాగం ఎన్నికలతో యువజన కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం రెట్టింపు అవుతుంది. నిత్యం ప్రజా సమస్యల పక్షాన పోరాటాలు చేస్తూ, మండలంలో బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తున్న బొల్లంపల్లి రాజు మాట్లాడుతూ యువత సమస్యలపై నిరంతరం పనిచేస్తానని తనని యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులుగా గెలిపించాలని కోరారు. ఆన్లైన్ పద్ధతిలో జరిగే ఓటింగ్ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ యువజన సభ్యులందరూ తప్పకుండా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609